పీజీ, బీటెక్ పరీక్షలు ప్రారంభం

కర్నూలు అర్బన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో పీజీ, బీటెక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పీజీ 4వ సెమిస్టర్‌లో 489 మందికి 415, బీటెక్‌లో 243 మందికి గాను 241 మంది పరీక్షలకు హాజరయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ తీరును ఉపకులపతి వి.వెంకటబసవరావు, రెక్టార్ ఎన్‌టీకే నాయక్, రిజిస్ట్రార్ బోయ విజయకుమార్ పలు సెంటర్లను పరిశీలించారు.

పీఠం కోసం వాగ్వాదం

- ఇన్‌చార్జి ఎదుటే డీసీసీ పదవిపై భిన్నాభిప్రాయాలు
- పార్టీని నడపగల వ్యక్తిని సూచించమన్న శ్రీనివాసరెడ్డి



కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

కర్నూలు అర్బన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కర్నూలు డీసీసీ పీఠం కోసం ఆ పార్టీ అధిష్ఠానం పంపిన ప్రతినిధి ఎదుట పలువురు నాయకులు వాగ్వాదానికి దిగారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస రెడ్డి ఆకస్మిక పర్యటనకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన నియోజకవర్గాల నాయకులు, ఇన్‌చార్జిలు భారీగా తరలివచ్చారు. కర్నూలు జిల్లా ఇన్‌చార్జి జంగిటి లక్ష్మీనరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లాకు చెందిన కొందరు నాయకులు వెంటనే ఖాళీగా ఉన్న డీసీసీని నియమించాలని కోరారు. నివురు గప్పిన నిప్పులా రాజుకుంటున్న వివాదం ఒక్కసారిగా రెండు వర్గాలు మధ్య వాగ్వాదానికి దిగారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బజారన్న పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబును ఏకగ్రీవంగా డీసీసీ పదవిలో నియమించాలని కోరారు. కోడుమూరు నియోజవర్గం ఇన్‌చార్జి అనంతరత్నం కలుగజేసుకుని నియోజవర్గాల ఇన్‌చార్జీలమంతా కలిసి నిర్ణయం తీసుకున్న తర్వాతే కొత్త డీసీసీ నియామకం జరగాలనే వాదనకు మద్దతుగా మరో నేత సుంకన్న కలుగజేసుకుని తొందరపడి డీసీసీని ప్రకటించవద్దని కోరారు. ఈ మాటలతో ఒక్కసారిగా వాడి వేడిగా చర్చకు దారి తీసింది. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి ఎవరైతే పార్టీని నడిపించగలరో నిర్ణయం తీసుకుని ప్రతిపాదిస్తే అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ముందస్తుగా కర్నూలు జిల్లాకు చెందిన కొందరు నాయకులు శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ చివరికి ఒక్కొక్కరే హాజరయ్యారు.

రైతు ఖాతాల్లో రూ.8 లక్షలు మాయం
పోలీసులను ఆశ్రయించిన బాధితుడు 7

ఫిర్యాదులన్నింటినీ త్వరగా విచారిస్తాం 6



జైరాజ్ ఇస్పాత్ స్టీల్ పరిశ్రమ

కీలక అడుగు..!

- హైదరాబాద్ - బెంగళూరు కారిడార్‌లో భాగంగా 9,718.84 ఎకరాల్లో అభివృద్ధి
- ఓర్వకల్లు మండల వ్యాప్తంగా ఏడు గ్రామాల పరిధిలో విస్తరణ
- తుది నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం
- మౌలిక వసతుల కల్పనకు రూ.1,100 కోట్లతో టెండర్లు

ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం తుది మాస్టర్ ప్లాన్ నోటిఫై చేసింది. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (హెచ్‌బీఐసీ)లో భాగంగా ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీఐసీడీఏ) తీర్మానం మేరకు సోమవారం పరిశ్రమలు, వాణిజ్యం శాఖ కార్యదర్శి జీవో ఎంఎస్ నంబరు.121 ద్వారా నోటిఫికేషన్ జారీ చేశారు. ఏడు గ్రామాల పరిధిలో ప్రణాళిక ప్రకారం 5,017 ఎకరాలు(52 శాతం) పారిశ్రామిక అభివృద్ధి, 4,702 ఎకరాల్లో (48 శాతం) నివాస, వాణిజ్య సముదాయం, రవాణా, ప్రజా అవసరాలు, సెమీ పబ్లిక్ అవసరాలు, పచ్చదనం, నీటి వనరులు అభివృద్ధి చేస్తారు. ఇప్పటికే ఏపీఐఐసీ మౌలిక వసతుల కోసం రూ.1,100 కోట్లతో టెండర్లు పిలిచారు. తుది మాస్టర్ ప్లాన్ నోటిఫై చేయడంతో పారిశ్రామిక ప్రగతి వేగం పుంజుకునే అకాశం ఉంది.



ఓర్వకల్లు నోడ్ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ మ్యాప్

కర్నూలు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత కొలువుదీరిన చంద్రబాబు ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో కరువు, వలస నివారణకు పారిశ్రామిక వాడ, హార్టికల్చర్ హబ్, సీడ్ హబ్‌గా అభివృద్ధి సంకల్పంతో అడుగులు వేసింది. అందులో భాగంగా ఓర్వకల్లు కేంద్రంగా 33 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే తొలి వెయ్యి వాట్లతో మెగా సోలార్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. 5,230 మెగా వాట్లలో ఇండిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు (ఐఆర్ఈపీ) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పారిశ్రామిక ప్రగతి పడకేసింది. 2024లో సీఎం చంద్రబాబు సారథ్యంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఓర్వకల్లు పారిశ్రామిక హబ్‌కు మళ్లీ జీవం వచ్చింది. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (హెచ్‌బీఐసీ)లో భాగంగా ఓర్వకల్లు నోడ్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపుతూ కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించింది. 2,612 ఎకరాల్లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌ను రూ.2,786 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వివిధ పరిశ్రమలు ఏర్పాటు ద్వారా రూ.12 వేల కోట్లు పెట్టుబడులు రాబట్టి, 45,071 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం. తొలి విడతగా ఇప్పటికే రూ.1,100 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్.. వంటి మౌలిక వసతుల కల్పనకు టెండర్లు పిలిచారు.

తుది మాస్టర్ ప్లాన్ నోటిఫై చేసిన ప్రభుత్వం

ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణంలో మాస్టర్ ప్లాన్ అత్యంత కీలకం. పరిశ్రమల స్థాపనతో పాటు నివాసాలు, వాణిజ్య సముదాయాలు, రవాణా, ప్రజా, సెమీ పబ్లిక్ సౌకర్యాలు, వినోదం, పచ్చదనం.. వంటివి ఎంతో కీలకం. గుట్టపాడు, పుడిచెర్ల, కన్నమడకల, బ్రాహ్మణపల్లె, సోమయాజులపల్లె, కొమ్మరోలు బీట్-1, కొమ్మరోలు బీట్-2 ఏడు గ్రామాల పరిధిలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను 9,719.84 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు.

మిగతా 6వ పేజీలో

గ్రామాల వారిగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి వివరాలు (ఎకరాల్లో)

విభాగం	ఫేజ్-1	ఫేజ్-1	మొత్తం	శాతం
పరిశ్రమలు	1,423.73	3593.59	5,017,33	52
రవాణా	216.6	258.17	474.77	5
నివాస స్థలం	41.98	294.38	336.36	3
వాణిజ్య సముదాయం	17.56	188.86	206.42	2
ప్రజా, సెమీ పబ్లిక్	64.49	136.32	200.81	2
ప్రజా వినియోగం	217.35	239.35	456.7	5
రహదారులు	276.4	621.64	898.04	9
వినోద కేంద్రాలు	363.04	849.56	1,212.6	12
పచ్చని ప్రాంతాలు	--	510.18	510.18	5
నీటి సౌకర్యం	--	405.63	405.63	4
మొత్తం	2,621.15	7,097.68	9,718.84	100



ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌లోని గుట్టపాడు క్లస్టర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు

నీటి విడుదలకు నిర్ణయం

- ఎల్లెల్సీకి 10న , కేసీకి 14న, హంద్రీ నీవాకు 15న కృష్ణా జలాలు
- కరువు నివారణకు గుండ్రేవులే శరణ్యం
- హంద్రీ నీవా నుంచి హంద్రీకి నీరు
- గంగమ్మ చెరువుపై తక్షణ చర్యలు
- ఐఏబీ సమావేశంలో కీలక తీర్మానాలు
- బి. తాండ్రపాడు గంగమ్మ చెరువుపై తక్షణ చర్యలు చేపట్టండి
- కర్నూలు ఆర్డీవోకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

కర్నూలు, జూలై 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆయకట్టు రైతులకు తీపి కబురు అందింది. తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)కు ఈ నెల 10వ తేదీ నుంచి, కేసీ కాలువకు 14 నుంచి సాగునీరు ఇవ్వాలని జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ)లో నిర్ణయించారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు కలెక్టర్ పి. రంజిత్‌బాషా అధ్యక్షత ఐఏబీ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యేలు గౌరు చరితమ్మ, బొగ్గుల దస్తగిరి, డాక్టర్ పార్థసారథి, జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి తదితరులు హాజరు అయ్యారు. జిల్లాలో తుంగభద్ర జలాశయం, శ్రీశైలం ప్రాజెక్టులకు వరద పోటెత్తడంతో ముందుగా పాతికేళ్ల తరువాత జూలై మొదటి వారంలో గేట్లు ఎత్తి దిగువకు సాగునీరు విడుదల చేస్తున్నారు. జిల్లాలో వర్షాలు ఆశాజనంగా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ముందుగానే జలాశయాలు నిండడం వల్ల ఆయకట్టుకు సాగునీటి విడుదలపై ఐఏబీ సమావేశం నిర్వహించారు. సాగునీటి విడుదలతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. నగరంలో హంద్రీ నది మురికి కూపంగా మారిందని, దోమలకు నిలయంగా మారడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చర్చ జరిగింది. మురుగునీరు కొట్టుకుపోయేలా హంద్రీ నీవా కాలువ నుంచి హంద్రీకి నీరు విడుదల చేయాలని ఎమ్మెల్యేలు గట్టిగా డిమాండ్ చేశారు. కలెక్టరు కూడా సానుకూలంగా స్పందించి తీర్మానం చేశారు. ముఖ్యంగా కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం, కర్నూలు నగరం సాగునీటికి శాశ్వత



పరిష్కారం జరగాలంటే గుండ్రేవుల జలాశయం నిర్మాణం ఒక్కటే ఏకైక మార్గమని ఎమ్మెల్యేలు గౌరు చరిత, బొగ్గుల దస్తగిరి, కేసీ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పరమేశ్వరరెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు వీలుగా తీర్మానం చేశారు. ఇలా పలు అంశాలపై తీర్మానాలు చేశారు.

గంగమ్మ చెరువుపై తక్షణ చర్యలు తీసుకోండి

జాతీయ హరిత ట్రిబ్యునల్ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్) తీర్పు కాపీ తెప్పించుకొని బి. తాండ్రపాడు గంగమ్మ చెరువుపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా కర్నూలు ఆర్డీఓ కె.సందీప్‌కుమార్‌ను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత సమస్యగా తీసుకోవాలని స్పష్టం చేశారు. దాదాపు రూ.120 కోట్లు విలువ చేసే గంగమ్మ చెరువు ఫోర్‌షోర్ ఏరియాలో 12 ఎకరాలు వైసీపీ హయాంలో అప్పటి పాలకుల అండదండలతో కొందరు ఆక్రమించి ఎర్రమట్టితో పూడ్చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వెంచర్లు వేశారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 7వ పేజీలో

నూతన డిప్యూటీ ఎంపీడీవోలకు స్థానాల కేటాయింపు

కర్నూలు కలెక్టరేట్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పదోన్నతి పొందిన ఏడుగురు డిప్యూటీ ఎంపీడీవోలకు జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ సోమవారం నూతన స్థానాలను కేటాయించారు. కర్నూలు మండలానికి జేమ్స్ కృపవరం, చిప్పగిరికి ఎ.నాగరాజు, హాలహర్వికి కె.నాగరాజు, మద్దికెరకు విజయలక్ష్మి, సి.బెళగల్‌కు మహేశ్వరి, దేవనకొండకు గోపాల్, కోడుమూరుకు కిషోర్ కుమార్‌ను నియమించారు.

నాలుగో పట్టణ పోలీసులకు సేవా పతకాలు



సేవా పతకాలు అందిస్తున్న సీఐ విక్రమసింహ

కర్నూలు క్రైం, జూలై 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు నాలుగో పట్టణ హెడ్ కానిస్టేబుల్ హసన్ అహ్మద్, సుధాకర్‌లకు ఉత్కృష్ట సేవా పతకాలు వరించాయి. 2023లో ఈ సేవా పతకాలు ప్రకటించగా.. 2024లో వీటిని అందించాల్సి ఉంది. అయితే అనివార్య కారణాలతో ఈ పతకాలను సోమవారం అందించారు. రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా అందుకోవాల్సి ఉండగా... నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపించి సంబంధిత సిబ్బందికి అందించాలని ఆదేశాలు ఇవ్వడంతో వీటిని సోమవారం రాత్రి నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ వారికి అందించారు. ఈ సేవా పతకాలు పొందిన ఈ ఇద్దరిని సీఐ విక్రమసింహ అభినందించారు.





ముందుగానే..!

- నేడు శ్రీశైలం డ్యాం నుంచి నీటి విడుదల
- గేట్లను ఎత్తనున్న సీఎం చంద్రబాబు
- శ్రీశైల మల్లన్న దర్శనం తర్వాత కృష్ణమ్మకు జలహారతి
- ఎగువ నుంచి భారీ వరద ప్రవాహం
- ఇప్పటికే నీటి లభ్యత 192.5300 టీఎంసీలు
- 880.80 అడుగులకు చేరిన నీటి మట్టం
- శ్రీశైలంలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ

నంద్యాల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వరాలకు కృష్ణానది పోటెత్తుతోంది. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నడూ లేని విధంగా దాదాపుగా నెల రోజుల ముందుగానే ఇప్పటికే జలాశయంలో నీటి లభ్యత 192.5300 టీఎంసీలు ఉండగా.. నీటి మట్టం 880.80 అడుగులకు చేరింది. వీటితో పాటు విద్యుత్ ఉత్పాదన కింద జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు 67,433 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జలాశయంలోకి పెద్దఎత్తున నీరు వచ్చి చేరడంతో శ్రీశైల జలాశయంలో కృష్ణమ్మ ఉప్పొంగుతోంది. 215 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీశైల జలాశయంలో ఇప్పటికే సుమారు 193 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ అధికారులు గేట్లు ఎత్తివేసేందుకు సిద్ధమయ్యారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జలాశయం గేట్లు ఎత్తి కృష్ణా జలాలను దిగువన నాగార్జున సాగర్‌కు విడుదల చేయనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు సీఎం చేతులు మీదుగా కృష్ణా జలాలను విడుదల చేయడం ఉమ్మడి జిల్లా ప్రజలతో పాటు కూటమి శ్రేణుల్లో ఆనందోత్సవం మొదలైంది.

మిగతా 6వ పేజీలో

ఎగువ నుంచి భారీగా..

ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం జోరందుకుంది. డ్యాం పూర్తి లెవల్ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881 అడుగులకు చేరింది. ఇన్‌ఫ్లో 1.80 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 23 వేల క్యూసెక్కులు రాయలసీమ ప్రాజెక్టులకు వెళ్తున్నాయి. మరో 70 వేలు కుడి ఎడమ జల విద్యుత్ ఉత్పాదన కింద నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఎగువన కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల జలాశయాలు దాదాపుగా నిండిపోయాయి. దీంతో దిగువకు విడుదల చేస్తున్నారు. తుంగ భద్ర నుంచి 65 వేల క్యూసెక్కుల మేర శ్రీశైలానికి జలాలు వచ్చి చేరుతున్నాయి.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ రంజిత్ బాషా



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ ద్వారా సమస్యల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు తీసుకుంటున్నారన్నారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కర్నూలు వద్ద 22 పత్తికొండ ఆర్డీవో వద్ద 19, కర్నూలు ఆర్డీవో వద్ద 15, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15 రీఓపెన్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రీసర్వేకు సంబంధించి కర్నూలు సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వద్ద రీఓపెన్ కేసులు అత్యధికంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సర్వే శాఖ ఏడీని ఆదేశించారు. సీఎంవో గ్రీవెన్స్‌కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీవో వద్ద 5, కర్నూలు ఆర్డీవో వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 3, ఉద్యానశాఖ, సర్వే శాఖ ఏడీ, డిస్ట్రిక్ రిజిస్ట్రార్, డీపీవోల వద్ద ఒక్కొక్క అర్జీ చొప్పున పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

బీఎల్‌వోలను నియమించాలి

బీఎల్‌వోలు చాలా మంది బదిలీలు అయ్యారని, పదిరోజుల్లో ప్రతి పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలను నియమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్వోలను ఆదేశించారు. ఈసారి స్పెషల్ సమ్మరి రివిజన్ ఉండదని, ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, డీఆర్వో సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తీరని కష్టాలు



నదిలో ప్రమాదం లెక్క చేయకుండా నది దాటుతున్న దృశ్యం

వర్షాకాలం వచ్చిందంటే తుంగభద్ర నది అవతల వైపు ఉన్న గ్రామాల ప్రజలకు కష్టాలు మొదలయినట్లే. శ్రమ చేసుకొని జీవించే కూలీలు, చదువుకొనే పిల్లలు, ఇతరత్రా పనుల మీద కర్నూలుకు రావాలంటే నదిలో ఒక కిలో మీటరు మేర నాటు పడవల మీద, కాలినడకన ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడవాల్సి వస్తోందని కర్నూలు మండలంలోని దాదాపు 10 గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

- కర్నూలు అగ్రికల్చర్ (ఆంధ్రజ్యోతి)

60 వేల జనాభాకు దినదిన గండం

కర్నూలు మండలంలోని గొందిపర్ల, దేవమాడ, దొడ్డిపాడు, పూలతోట, సుందరయ్యనగర్, వసంతనగర్, తాండ్రపాడు, బసాపురం, భైరాపురం, కాశాపురం, ఎస్‌ఆర్‌పీఎం క్వార్టర్స్, సింగవరం తదితర 20 గ్రామాల ప్రజలు గొందిపర్ల నుంచి కర్నూలుకు తుంగభద్ర నదిపై బ్రిడ్జి ఏర్పాటుకు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు. ఈ గ్రామాల మనుగడ కర్నూలు నగరంపైనే ఆధారపడి ఉంది. బ్రిడ్జి ఏర్పాటు కాకపోవడం వల్ల ఆ గ్రామాల ప్రజలు వర్షాకాలంలో నదిలో నీటి ప్రవాహం ఉన్నప్పుడు దాదాపు 30 కి.మీ. చుట్టూ తిరిగి పంచలింగాల మీదుగా కర్నూలుకు చేరుకుంటున్నారు.



25 సంవత్సరాల నుంచి హామీలకే పరిమితం

గొందిపర్ల నుంచి కర్నూలుకు తుంగభద్ర నదిపై బ్రిడ్జి నిర్మిస్తామని గత 25 సంవత్సరాలుగా రాజకీయ నాయకులు హామీలు ఇస్తూనే ఉన్నారు. కానీ సమస్య పరిష్కారం కావడం లేదు. తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం పెరిగినప్పుడు మాత్రమే ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజల కష్టాలు ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు గుర్తుకొస్తున్నాయి.

మళ్లీ మొదలవుతున్న ఆందోళనలు, ఉద్యమాలు

గతంలో గొందిపర్ల బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దిశగా ప్రజా సంఘాలు ఆందోళనలు, ఉద్యమాలకు శ్రీకారం చుట్టాయి. తిరిగి మళ్లీ ఇప్పుడు ఆందోళనలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

ఎన్నో ఏళ్లగా గొందిపర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం రైతు సంఘంతో పాటు వివిధ ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు. ఇప్పటికైనా గొందిపర్ల బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి.

- రామకృష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

రూ.130 కోట్ల నాబార్డు నిధులేమయ్యాయో..?

బ్రిడ్జి నిర్మాణం ఫైలు మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ

ఇప్పటి దాకా గొందిపర్ల బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు కర్నూలు నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగాయి. ఐదు సంవత్సరాల క్రితం నీటి పారుదల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ పనుల నివేదికను మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. కర్నూలు నగరంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికే ఇప్పటి వరకు మోక్షం లేదు. ఈ పరిస్థితుల్లో కోట్ల ఖర్చు అయ్యే గొందిపర్ల బ్రిడ్జి నిర్మాణ పనులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎప్పుడు ప్రారంభిస్తారో.. నిధులెప్పుడు ప్రభుత్వం నుంచి తీసుకువస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తుంగభద్ర నదిపై బ్రిడ్జిని నిర్మించేందుకు నాబార్డు రూ. 130 కోట్లను మంజూరు చేశారు. అయితే వివిధ కారణాల వల్ల బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టలేకపోయామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.



- గొందిపర్ల నుంచి కర్నూలు బ్రిడ్జికి మోక్షమెన్నడు..?
- 60వేల జనాభాకు దినదినగండం
- నదికి వరద వస్తే.. ఆ గ్రామాల ప్రజలకు పస్తులే



నదికి వరద వస్తే.. మాకు పస్తులే

తుంగభద్ర నదికి వరద వస్తే కూలి ఇతరత్రా పనులు చేసుకొనే మాలాంటివాళ్ల జీవనోపాధికి గండిపడినట్లే. నేను కారు మెకానిక్‌ను. వర్షం లేని సమయంలో నదిని దాటి కర్నూలు వచ్చి మెకానిక్‌గా పని చేసుకుంటా. వర్షం రాక మొదలేతే ఇక నా పని అంతే. కుటుంబమంతా పస్తులుండాల్సిందే.

- సందీప్, కారు మెకానిక్

కువైట్‌లో ఉద్యోగావకాశాలు

నంద్యాల ఎడ్యుకేషన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణ రంగంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీఎస్ఎస్‌డీసీ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆధ్వర్యంలో ఛట్‌రుయా భాగస్వామ్యంతో కువైట్‌లో నిర్మాణ రంగంలో ఉద్యోగాల కోసం అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఏపీకి చెందిన అనుభవజ్ఞులైన నిర్మాణ కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్, సీలింగ్ వర్క్‌లో డిప్లొమా కలిగి ఉండాలని, మూడేళ్లకు పైగా ఐదేళ్ల అనుభవం ఉన్న 25 నుంచి 50 ఏళ్ల వయస్సు కల్గిన పురుష అభ్యర్థుల నుంచి రెండేళ్ల కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.56వేల నుంచి రూ.70వేల వరకు వేతనం ఉంటుందని చెప్పారు. వీసా ప్రాసెసింగ్, విమాన టిక్కెట్లు, వైద్యసదుపాయాలు, నివాసం వంటి ఏర్పాట్లు కంపెనీ వారే చూసుకుంటారని తెలిపారు. అభ్యర్థులు పాస్‌పోర్ట్, ఐటీఐ, డిప్లొమా సర్టిఫికెట్ పత్రాలు సమర్పించాలని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కీలక అడుగు..!

(5వ పేజీ తరువాయి)

హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (హెచ్‌బీఐసీ)లో భాగంగా అభివృద్ధి చేసే ఓర్వకల్లు నోడ్ అభివృద్ధికి నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ), కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఈ ఏడాది మార్చి 7న జీవోఎంఎస్ నంబరు.30 జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబరు.121 ద్వారా తుది మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ జారీ చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

మౌలిక వసతులకు టెండర్లు పిలిచాం

హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ తుది మాస్టర్ ప్లాన్ నోటిఫై చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ క్లస్టర్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్.. వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు రూ.1,100 కోట్లతో టెండర్లు పిలిచాం. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే పనులు చేపడతాం. ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు.

- మధుసూదన్‌రెడ్డి, ఏపీఐఐసీ జోన్ మేనేజర్, కర్నూలు

ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం



వైసీపీ హయాంలో అప్పటి పాలకులు సృష్టించిన విధ్వంసం వల్ల రాష్ట్రంలోని ఉన్న పరిశ్రమలే ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు, ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇవ్వడంతో వివిధ పరిశ్రమలు ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. హైదరాబాద్ - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఓర్వకల్లు నోడ్ అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. పరిశ్రమల శాఖ మంత్రిగా నేను నిత్యం సమీక్ష చేస్తున్నాను. ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చేయాలంటే మాస్టర్‌ప్లాన్ ఎంతో ముఖ్యం. ఓర్వకల్లు నోడ్ తుది మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేస్తూ జీవో నంబరు.121 జారీ చేయడం మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం అయినట్లే.

- టీజీ భరత్, పరిశ్రమల శాఖ మంత్రి

ముందుగానే..!



5వ పేజీ తరువాయి

తుంగభద్రలో ఒక గేటు బలహీనంగా ఉండటంతో పూర్తి నిల్వ సామర్థ్యం 100 టీఎంసీలకు గాను. ప్రస్తుతం 80 టీఎంసీలు మాత్రమే నిల్వ చేయడానికి జలాశయం ఇంజనీర్లు నిర్ణయించారు. తుంగ భద్ర నీటి నిల్వ ప్రస్తుతం 78 టీఎంసీలకు చేరింది. సోమవారం సాయంత్రం ఎగువ నుంచి వచ్చే 73 వేల క్యూసెక్కులను దిగువన శ్రీశైలానికి విడుదల చేస్తారు.

సీఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు

శ్రీశైల జలాశయం నీటి విడుదల కోసం ఏకంగా సీఎం చంద్రబాబు రావడం చర్చనీయాంశంగా మారింది. సోమవారం సాయంత్రం సీఎం పర్యటన వివరాలను సీఎంఓ వెల్లడించింది. దీంతో నంద్యాల కలెక్టర్ రాజకుమారి, కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణాలతో పాటు జలాశయం ఎస్ఈ రామచంద్రమూర్తి అప్రమత్తమయ్యారు. వెంటనే సీఎం పర్యటన పనుల్లో నిమగ్నమయ్యారు. సీఎంతో పాటు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉమ్మడి జిల్లా మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇరిగేషన్ అధికారులు హాజరుకానున్నారు.

పటిష్ట భద్రత

సీఎం చేతులు మీదుగా శ్రీశైలం జలాశయం నీటి విడుదల నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా నేతృత్వంలో 1,300 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం నుంచే భద్రతను కట్టుదిట్టం చేశారు. కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9మంది డీఎస్పీలు, 35 మంది సీఐలు, 75మంది ఎస్ఐలు, 180మంది హెడ్ కానిస్టేబుళ్లు మొత్తం 1,300 మందితో సీఎం పర్యటనకు సిబ్బందిని సమకూర్చారు. సీఎం భద్రతా సిబ్బంది కూడా నిఘా ఉంచారు. ఇదిలా ఉండగా ఏపీ, తెలంగాణ నుంచి శ్రీశైలానికి వచ్చే భక్తులకు ఉదయం 9 గంటల నుంచి మధ్నాహ్నం 2 గంటలకు వరకు పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సీఎం పర్యటన నేపథ్యంలో దోర్నాలలో కాసేపు సాధారణ వాహనాలను నిలుపుదల చేస్తారు. అదే విధంగా దేవస్థానం, డ్యాం పరిధిలోనూ ఆంక్షలు కొనసాగుతాయి.

11 గేట్లు ఎత్తివేత..!

శ్రీశైలం జలాశయంలో ఉన్న 12 క్రస్ట్ గేట్లలో 11 గేట్లను సీఎం చంద్రబాబు ఎత్తనున్నారని ఆ శాఖ వర్గాల నుంచి తెలిసింది. ఇటీవల సాగునీటి రంగ సలహాదారు, గేట్ల నిపుణులు కన్నయ్య నాయుడు సైతం ఇటీవల పర్యటించి 12 గేట్లలో 10 గేటు స్వల్పంగా దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. ఇదే క్రమంలో మరో ఐదేళ్లకయినా కొత్త గేట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా 6,7వ గేటు కింద ఉన్న ప్లంజ్ పూల్ కొంత దెబ్బతినడంతో ఆ గేట్లను ఎత్తుతారా..? లేదా అన్న సందేహాలు లేకపోలేదు.

నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించం

- వార్డెన్లు పనిచేసే చోటనే నివాసముండాలి
- వసతి గృహాల్లో విధిగా మెనూ పాటించాలి
- 'ఆంధ్రజ్యోతి' తో డీబీసీడబ్ల్యూవో ప్రసూన



డీబీసీ డబ్ల్యూవో ప్రసూన

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాల్లోని వార్డెన్లు నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారిత అధికారి (డీబీసీడబ్ల్యూవో) ప్రసూన అన్నారు. విద్యార్థులకు మెనూను పక్కగా అమలు చేయాలని ఆదేశించారు. హాస్టల్ వార్డెన్లు పని చేసే చోటనే నివాసం ఉండాలని ఆదేశించారు. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్నూలు జిల్లాలో 31 ప్రీమెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయని, ఈ హాస్టల్స్‌లో 4127 మంది విద్యార్థులు, 16 పోస్టు మెట్రిక్ హాస్టల్స్ ఉండగా వీటిలో 1427 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో ఆమె అంశాలపై మాట్లాడారు.

ప్రశ్న: వసతి గృహాల్లో ప్రవేశాలు ఎలా ఉన్నాయి?

జవాబు: హాస్టల్‌లో ప్రవేశాల కోసం విద్యార్థులు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ జిల్లా వెనుకబడిన ప్రాంతం. అధిక సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుంటారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ హాస్టల్‌లో ప్రవేశాలు కల్పించాలని అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్లకు, వార్డెన్స్‌ను ఆదేశించాం. కంబలపాడు, వెల్దుర్తి, ఎమ్మిగనూరు, కర్నూలు వసతి గృహాల్లో అదనపు సౌకర్యాల కోసం అద్దె భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రశ్న: మూసిన హాస్టళ్లను మళ్లీ తెరుస్తారా?

జవాబు : కర్నూలులో మూసివేసిన డీఎన్‌టీ హాస్టల్స్‌ను తెరిపించాం. ఇప్పటికే 62 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాం. గతంలో మంత్రాలయం నుంచి ఎమ్మిగనూరుకు వసతి గృహం తరలించాం. దీన్ని మంత్రాలయానికి షిఫ్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. క్రిష్ణగిరి మండలంలోని ఎరుకుల చెరువులో మూసివేసిన హాస్టల్ స్థానంలో కటారుకొండలో ఏర్పాటుచేసేందుకు వేగంగా చర్యలు జరుగుతున్నాయి..

ప్రశ్న:వార్డెన్లు అవినీతికి పాల్పడున్నారనే ఆరోపణలు ఉన్నాయి?

జవాబు : వసతి గృహాల్లో గతంలో మాన్యువల్ విధానంలో విద్యార్థుల హాజరు శాతం వేసేవారు. ఈ విధానానికి చెక్ పడింది. ఫేషియల్ యాప్‌తో విద్యార్థుల హాజరును ప్రతి రోజూ ఆన్‌లైన్ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బోగస్ హాజరుకు అవకాశముండదు.

ప్రశ్న: జిల్లాలో వార్డెన్ల కొరత ఉందా?

జవాబు : 31 ప్రీమెట్రిక్ హాస్టళ్లకు గానూ 8మంది రెగ్యులర్ వార్డెన్లే పని చేస్తున్నారు. అయితే ఉన్నవారికే ఇన్‌చార్జిలను కేటాయించాం.

ఫిర్యాదులన్నింటినీ త్వరగా విచారిస్తాం

- ఎస్పీ విక్రాంత్ పాటిల్



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం త్వరగా విచారణ జరిపి సమస్యలు త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం స్థానిక కొత్తపేటలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

ఫిర్యాదుల్లో కొన్ని..

పీఎం కిసాన్ పేరుతో ఏపీకే ఫైల్ తన మొబైల్‌కు రావడంతో తెలియక నేను క్లిక్ చేశానని, పైగా తన ఫోన్‌లో ఉన్న గ్రూపుల్లోకి కూడా తన ప్రమేయం లేకుండానే ఏపీకే ఫైల్ వెళ్లిందని తెలిపారు. తర్వాత నా ఎస్‌బీఐ ఖాతా నుంచి రూ.1.96 లక్షలు పోయానీ న్యాయం చేయాలని కల్లూరు మండలం చెందిన ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. కర్నూలులోని ఏదో ఒక స్కూల్‌లో బయాలజీ టీచర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన లక్ష్మయ్య రూ.6 లక్షలు తీసుకుని మోసం చేశాడని కర్నూలు తిలక్‌నగర్‌కు చెందిన యువరాజు ఫిర్యాదు చేశారు.

బెంగళూరు ఆరిజనో ఇన్ఫో టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అనంతపురం చెందిన బాబు తమకు శిక్షణ ఇప్పించి ప్రాజెక్టు వర్కు పేరుతో రూ2.లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు ముజఫర్‌నగర్‌కు చెందిన అభిలాష్ ఫిర్యాదు చేశారు. వర్క్ ఫ్రమ్ హోం పేరుతో 6 నెలల పాటు పని చేయించుకుని ఒక నెల మాత్రమే జీతం డబ్బులు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వడ్డెగేరికి చెందిన ఖాజా ఖాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో తన భర్త పేరుతో ఫేక్ ఐడీ సృష్టించి ప్రముఖులను దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని కర్నూలుకు చెందిన ఫసియా ఫిర్యాదు చేశారు.

1.20 ఎకరాల తన పొలాన్ని జిల్లా సర్వేయర్ కొలతలు వేసినా కూడా ఉగాది జయన్న దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని కర్నూలు ప్యాలకుర్తికి చెందిన పెరుగు నగేష్ ఫిర్యాదు చేశారు. నంద్యాల ఆటోనగర్‌కు చెందిన కురువ ఈరన్న ధరణి ఆటో గ్యారేజీలో పని చేస్తూ తమ ట్రాక్టర్ ఇంజిన్‌కు నెలకు రూ.20వేలు బాడుగకు ఇస్తానని తీసుకెళ్లి 8 నెలలు అయిందని, ట్రాక్టర్‌తో పాటు ఎక్కడికి వెళ్లిపోయాడో తెలియడం లేదని ఆదోని ఇస్వి గ్రామానికి చెందిన రామాంజనేయులు, మల్లప్ప ఫిర్యాదు చేశారు. నకిలీ డెత్ సర్టిఫికెట్లు సృష్టించి, దొంగ రిజిస్ట్రేషన్‌తో ఆస్తి మొత్తాన్ని కాజేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు కుమ్మరి వీధికి చెందిన రాకేష్ ఫిర్యాదు చేశారు.



నాన్న కష్టం బండెడు..!

పై ఫోటోలో ఉన్న వ్యక్తి పేరు శాంసన్. ఈయనది నందవరం గ్రామం. వ్యర్థాలు సేకరించి వాటితో వచ్చే ఆదాయంతో పిల్లలను మంచిగా చదివిస్తున్నాడు.. కష్టాన్ని నమ్ముకొని జీవన ప్రయాణాన్ని ఓ బండిపై కొనసాగిస్తున్నాడు. ప్రతి రోజు టీవీఎస్ వాహనంపై మంత్రాలయానికి వచ్చి వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ వస్తువులు, పడేసిన వ్యర్థ పదార్థాలు సేకరిస్తాడు. వాటిని అదే వాహనంపై ఎమ్మిగనూరుకు తీసుకెళ్లి అక్కడ పాత సామాన్లు కొనేవారికి అమ్మి జీవనం సాగిస్తున్నాడు. ఉదయం 4 గంటలకు మంత్రాలయం వచ్చి సాయంత్రం 4గంటలకు అమ్మేసి రోజూ రూ.1,600 సంపాదిస్తున్నాడు. భార్య మార్తమ్మ పొలం పనులకు వెళ్లగా రూ.250 కూలి వస్తుంది. ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉంది. పెద్ద కొడుకు డోన్‌లో ఇంటర్ ఎంపీసీ సెకండియర్ చదువుతున్నాడు. చిన్నకుమారుడు నందవరం జడ్పీహెచ్ఎస్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. కుమార్తె శాంతి కర్నూలులోని విశ్వభారతి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ చదువుతోంది. ఏడాదికి రూ.1.10 లక్షలు ఖర్చు చేసి ముగ్గురు పిల్లలను విద్యాధికులను చేసేందుకు కృషి చేస్తున్నాడు.

- మంత్రాలయం, ఆంధ్రజ్యోతి

తల్లికి వందనం రెండో జాబితా సిద్ధం చేయండి

- కలెక్టర్ రాజకుమారి

నంద్యాల ఎడ్యుకేషన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం రెండో జాబితాను ఈనెల 10వ తేదీలోగా సిద్ధం చేయాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం రెండో విడత జాబితాను 10వతేదీలోగా సిద్ధం చేయాలని, కొత్తగా అంగన్‌వాడీ నుంచి 1వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు, ఐదో తరగతి నుంచి ఆరో తరగతిలో చేరిన విద్యార్థులు, 10వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులను జాబితాలో చేర్చి తల్లికి వందనం పథకం అందేలా చూడాలన్నారు. తల్లిబ్యాంక్ ఖాతా, ఆధార్ అనుసంధానం గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి సాంకేతిక సమస్యలున్నా గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి పెండింగ్ ఇనామ్ భూముల వివరాలు, తహసీల్దార్, ఆర్డీవోలు సంబంధిత సైట్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అధిక వర్షాలు పడుతున్న నేపథ్యంలో పరిశుభ్రత, ప్రజారోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పీ4(పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్టనర్ షిప్)కు సంబంధించి జిల్లాలో నమోదైన బంగారు కుటుంబాలకు అధికారులు మార్గదర్శకులై చేయూతనివ్వాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

నీటి విడుదలకు నిర్ణయం



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

(5వ పేజీ తరువాయి)

గంగమ్మ చెరువును కాపాడాలని ఓ మహానాయకుడు (కర్నూలు మాజీ ఎంపీపీ డి.రాజవర్ధన్ రెడ్డి) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి న్యాయ పోరాటం చేశారని, ఆయన మరణానంతరం కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి న్యాయపోరాటం చేశారని గుర్తు చేశారు. సుదీర్ఘ విచారణ తరువాత చెరువు ఆక్రమణలు తొలగించి, చెరువును పునరుద్ధరించాలని గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిందని, ఈ తీర్పు మేరకు తక్షణమే చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జలవనరుల శాఖ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, హంద్రీనీవా ఎస్ఈ పాండురంగయ్య, ఈఈలు ప్రతాప్, భాస్కరరెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, కేసీ కాలువ, ఎల్లెల్సీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ.. ఆదోని సబ్ డివిజన్ మైనర్ ఇరిగేషన్‌లో డీఈఈ, నాలుగు ఏఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. నెలలు గడుస్తున్నా ఇంకా భర్తీ చేయలేదన్నారు. ఇలాగైతే చెరువుల నిర్వహణ ఎలా ఉంటుందని అధికారులను ఆయన ప్రశ్నించారు.


పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఐఏబీ తీర్మానాలు ఇవి

- తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ)కు ఈ నెల 10 నుంచి నీటిని విడుదల చేయాలని టీబీపీ బోర్డుకు ఇండెంట్ పెట్టాలి. 18వ తేది నుంచి పంట కాలువకుల నీటిని విడుదల చేయాలి. ఈ ఏడాది 35 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి.
- ఎల్లెల్సీ సరిహద్దులో 550/600 క్యూసెక్కులు నీరు వచ్చేలా ఆర్‌డబ్ల్యూఎస్, రెవిన్యూ అధికారులతో కలసి ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
- కేసీ కాలువకు జిల్లాలో 3,763 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ నెల 14 నుంచి సుంకేసుల బ్యారేజీ నుంచి నీటిని ఇవ్వాలి. నంద్యాల ఐఏబీలో తుది నిర్ణయం తీసుకోవాలి.
- కర్నూలు నగరంలో హంద్రీ నది మురుగునీటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హంద్రీ నీవా కాలువ నాయకల్లు, లద్దగిరి వద్ద రెండు ప్రాంతాల్లో స్లూయిస్‌లు ఏర్పాటు చేసి హంద్రీ నదికి కృష్ణా జలాలు విడుదల చేయాలి. తద్వారా ముగురు లేకుండా చేయాలి.
- హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు దృష్ట్యా ఈ నెల 15 నుంచి మాల్యాల లిఫ్టు నుంచి కృష్ణా జలాలు ఎత్తిపోయాలి. విస్తరణ చేయడంతో 3,850 క్యూసెక్కులు ఎత్తిపోయాలి.
- కర్నూలు నగరంలో వేసవి తాగునీటి ఇబ్బందులు దృష్ట్యా హంద్రీనీవా కాలువకు నీటిని ఎత్తిపోసిన నాటి నుంచి గాజులదిన్నె జలాశయానికి నీటిని విడుదల చేసి డ్యాంను నింపాలి. అలాగే.. హంద్రీనీవా, ఎల్లెల్సీ కాలువ కింద చెరువులను పూర్తి స్థాయిలో నింపాలి.
- జిల్లా పశ్చిమ ప్రాంతం కరువు, వలసలు శాశ్వత పరిష్కారానికి గుండ్రేవులు జలాశయం నిర్మాణం ఒక్కటే ఏకైక ఆధారం. గుండ్రేవుల జలాశయం, వేదవతి ప్రాజెక్టులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ నివేదిక పంపించాలి.

కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు

కర్నూలు కలెక్టరేట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): రేషనలైజేషన్‌లో భాగంగా కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పాణ్యం నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, జాయింట్ కలెక్టర్ బి. నవ్య తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులు, తహసీల్దార్ల సమావేశం నిర్వహించారు. ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ ఒక పోలింగ్ స్టేషన్‌లో 1,200 ఓట్లు మాత్రమే ఉండాలని, అంతకుమిం చినప్పుడు వేరొక సమీప పోలింగ్ స్టేషన్‌లోకి మార్చడం గానీ, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు గానీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కల్లూరు మండలంలో 14, ఓర్వకల్లు మండలంలో 4, పాణ్యం మండలంలో 1 పెరిగాయని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. కొత్తగా పెరిగిన పోలింగ్ స్టేషన్‌లు అన్నీ దాదాపు ఒకే భవన సముదాయంలో వేరే గదిలో ఉంటాయని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో అతిపెద్ద నియోజకవర్గం పాణ్యం అని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని, ఓటు వేయడానికి వాహనాలు తిరిగే రోడ్డు దాటి వెళ్లకుండా చూడాలని, వీలైనంత వరకు ప్రజలకు నడిచి వెళ్లేంత దగ్గరలో పోలింగ్ స్టేషన్ ఉండేలాగా చూడాలని ఎలక్టోరల్ అధికారిని కోరారు. ఈ సమావేశంలో కల్లూరు తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఓర్వకల్లు తహసీల్దార్ బీవీఎన్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవ్య

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

ఆదోని రూరల్, జూలై 7 ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ నల్లప్ప తెలిపారు. వివరాల మేరకు.. ఈనెల 4న సి.బెళగల్ మండ లానికి చెందిన బాలిక తన తల్లికి ఎమ్మిగనూరులో ఆసుపత్రిలో చికిత్స చేయించిన అనంతరం తిరుగు ప్రయాణంలో తప్పిపోయి ఆదోనికి చేరింది. ఒంటరిగా ఉన్న బాలికను గమనించిన ఆటోడ్రైవర్ రమేష్ మాయమాటలు చెప్పాడు. తన అక్క ఇంటికి తీసుకెళ్తానని నమ్మించి ఆదోని-ఎమ్మిగనూరు బైపాస్‌లోని ఓ వెంచర్‌లోకి తీసుకెళ్లి బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక రోదిస్తుండటంతో ఆదోనిలోని హాస్టల్‌లో వదిలేందుకు ప్రయత్నించాడు. అనుమానం వచ్చిన పోలీసులు బాలికను విచారించారు. నిందితుడిని అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.


నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

హత్య కేసులో నిందితుల అరెస్టు


నిందితులను చూపుతున్న డీఎస్పీ బాబు ప్రసాద్

కర్నూలు క్రైం, జూలై 7(ఆంధ్రజ్యోతి): తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో సుదిరెడ్డిపల్లె గ్రామంలో ఈ నెల 1వ తేదీన జరిగిన కురువ శేషన్న హత్య కేసులో నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నిందితులు పరశురాముడు, విజయకుమార్, గోవిందు, బీసన్నను అరెస్టు చేసి డీఎస్పీ ఎదుట హాజరు పరిచారు. శేషన్న పరశురాముడు భార్యను లైంగికంగా వేధిస్తుండటంతో పాటు తరచూ అవమానపరుస్తుండేవాడు. దీంతో కక్ష పెంచుకున్న అన్నదమ్ములందరూ శేషన్నను ఈ నెల 1వ తేదీ సాయంత్రం ఆయన కూతురు ఇంట్లో ఉండగా.. దాడి చేశారు. శేషన్న కుడి కాలును నరికి ఊరంతా ఊరేగించారు. తీవ్ర రక్తస్రావమై శేషన్న మృతి చెందాడు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు. తాలుకా సీఐ శ్రీధర్, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బైకులు ఢీ.. ఐదుగురికి గాయాలు

పత్తికొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండగిరి గ్రామం వద్ద రెండు బైకులు ఢీకొని ఐదుగురికి గాయాలయ్యాయి. వివరాల మేరకు.. మండగిరి గ్రామానికి చెందిన చింటూ, సాయి, అజయ్ బైక్‌పై మొహర్రం వేడుకల్లో భాగంగా బయటకు వచ్చారు. అయితే జె.అగ్రహారం గ్రామం నుంచి మండగిరి వైపు మరో బైక్‌లో వస్తున్న గోవిందు, రామన్న బైక్ వస్తుండగా రెండు బైకులు ఢీకొని, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వారు పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం, వైద్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- అయ్యలూరు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ

నంద్యాల టౌన్ జూలై 7(ఆంధ్రజ్యోతి): నంద్యాల మండలం అయ్యలూరు వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన రమేశ్, (ఆర్ఎంపీ వైద్యుడు) మరో యువకుడు ఇద్దరు ఒకే ద్విచక్ర వాహనంపై నంద్యాల వైపు వస్తుండగా లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. గుర్తించిన స్థానికులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఇద్దరు మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వసతి గృహాల తనిఖీ

కర్నూలు లీగల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు వసతి గృహాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం తనిఖీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ వసతి గృహాలను, ఆనంద నిలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అందిస్తున్న భోజన వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయం రికార్డులను తనిఖీ చేశారు.

ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు ఇన్‌స్పెక్టర్‌గా హాశ్వంత్ కుమార్



ఓర్వకల్లు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నూతన ఇన్‌స్పెక్టర్‌గా పి.హాశ్వంత్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్ సన్యాసయ్య విజయవాడకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో విజయవాడ నుంచి పి.హాశ్వంత్ కుమార్‌ను నియమించారు. ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్తున్న ఇన్‌స్పెక్టర్ సన్యాసయ్యకు ఎయిర్‌పోర్టు డైరెక్టర్ విద్యాసాగర్, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కర్నూలు ఎయిర్‌పోర్టులో పని చేయడం సంతోషాన్ని కలిగించిందని సన్యాసయ్య అన్నారు. ఆయన సేవలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో డీఈ అమృత్ కుమార్, ఏపీసీ ఇన్‌చార్జి బెజ్మెన్, ఎస్ఐ శివశంకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నిషేధిత ఫుడ్ కలర్స్ వాడితే చర్యలు

- ఆహార భద్రత అధికారి రాజగోపాల్

కర్నూలు రాజ్‌విహార్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని, ఆహారంలో చోటు చేసుకునే కల్తీని గుర్తించాలని, నిషేధించిన ఫుడ్ కలర్స్ వాడితే చర్యలు తప్పవని జిల్లా ఆహార భద్రత అధికారి రాజగోపాల్ హెచ్చరించారు. కేవీజీవీఎం ఆధ్వర్యంలో ఒక్కరోజు ఫోస్టాగ్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ సెంటర్లు, స్వీట్ బేకరీలు, బిర్యానీ సెంటర్లు, కూల్‌డ్రింక్స్, మిల్క్, ఐస్‌క్రీం పార్లర్, కిరాణం, చికెన్, మటన్ దుకణాల యజమానులకు సూరత్ గ్రాండ్ హోటల్‌లోని సమావేశ భవనంలో ఏర్పాటు చేశారు. ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ యశోద హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీ, తదితర వాటిల్లో పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి వ్యాపారి వ్యకిగత పరిశుభ్రత, ఆహార భద్రత, నాణ్యత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఆహార సంబంధ వ్యాపారి ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ పొంది ఉండాలన్నారు. భవిష్యత్తులో ఫోస్టాక్ సర్టిఫికెట్ లేని దుకాణాలు, హోటల్స్ తదితర ఆహార తినుబండారాలు విక్రయించే వారికి ఫుడ్‌లైసెన్స్ ఇవ్వకూడదని 2017 యాక్ట్ సెక్షన్ 55 చెబుతోందని గుర్తుచేశారు. ఈ కేవీజీవీఎం సౌత్ ఇండియా ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ ఇన్‌చార్జిలు మోహన్‌బాబు, సింధు, టీం హెడ్‌లు ఎస్.జాన్ పాల్, షారోన్, ఎగ్జిక్యూటివ్‌లు భరత్, అరుణ్ కుమార్, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆహార భద్రత అధికారి రాజగోపాల్

ఎరువుల కొరత లేకుండా చూడాలి

- డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్


డీసీఎంఎస్ కేంద్రంలో ఎరువులను పరిశీలిస్తున్న చైర్మన్

కర్నూలు అగ్రికల్చర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను కొరత లేకుండా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ అధికారులు, సిబ్బందికి సూచించారు. కర్నూలు నగరంలోని మార్కెట్ యార్డులో సోమవారం డీసీఎంఎస్ కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులను డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా మేనేజర్ రాజేష్‌తో కలిసి పరిశీలించారు. క్లర్క్ రాజీవ్ డీసీఎంఎస్ కేంద్రానికి వచ్చిన ఎరువులను, అదే విధంగా ఏయే గ్రామాల్లోని రైతులకు అందించాలో చైర్మన్‌కు వివరించారు. చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఎవరూ కూడా ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్ పూర్తయ్యేదాకా యూరియా, డీఏపీ ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎమ్మార్పీకే రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టామని, రైతులు ప్రైవేటు డీలర్ల వద్ద ఎక్కువ ధరకు కొని నష్టపోవద్దని సూచించారు. డీసీఎంఎస్ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చంద్రబాబును కలిసిన వీరభద్రగౌడ్

కర్నూలు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడు సోమవారం రాత్రి ఉండవల్లి సచివాలయంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబును కలిశారు. ఆలూరు టీడీపీలో చోటు చేసుకున్న తాజా పరిస్థితులను సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇదిలా ఉండగా ఆలూరు టీడీపీ కీలక నేతల్లో నెలకొన్న విభేదాల నేపథ్యంలో సమన్వయంతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు టీడీపీ అధిష్ఠానం ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామనాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నియోజకవర్గ పరిశీలకుడు పూల నాగరాజులతో త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ ముగ్గురు నాయకత్వంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అధిష్ఠానం ఆదేశాల మేరకు వీరభద్రగౌడును ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పిస్తున్నామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబును గౌడ్ కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అందరూ కలసికట్టుగా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని, సమస్యలన్నీ పరిష్కరిస్తానని చంద్రబాబు తెలిపినట్లు సమాచారం. అదేవిధంగా ఆగిపోయిన బళ్లారి- జడ్చెర్ల జాతీయ రహదారి పనులు, దానాపురం-హోళగుంద రోడ్డు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వీరభద్ర గౌడ్ తెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గిరి మల్లేష్‌గౌడు, నేమకల్లు రవి యాదవ్ తదితరులు ఉన్నారు


సీఎం చంద్రబాబుతో వీరభద్ర గౌడ్

10న విచారణకు హాజరు కావాలి

- ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు నోటీసులు జారీ

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.విజయలక్ష్మీదేవి ఈ నెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలోని కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. నాగప్రసన్న లక్ష్మి నోటీసులు జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయలక్ష్మిపై వచ్చిన ఆరోపణలపై మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేష్ రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణకు వీరిద్దరూ హాజరు కావాలని అందులో పేర్కొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ

కర్నూలు అర్బన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో బీజేపీ ప్రజా వ్యతిక విధానాలను అమలు చేస్తున్నదని, ఈ విషయాలు ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసరెడ్డి సూచించారు. కర్నూలు నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నంద్యాల డీసీసీ, కర్నూలు జిల్లా ఇన్‌చార్జి జె.లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నాయకులు, కోఆర్డినేటర్లతో అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రతి కాంగ్రెస్ నాయకులు గ్రామ స్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయంతో పాటు నియోజవర్గాల్లో పార్టీ కార్యాలయాలు త్వరలో ప్రారంభమయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రజల్లో పార్టీపై నమ్మకం కలిగేలా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ కోఆర్డినేటర్లు, బూత్‌స్థాయి కమిటీలను పూర్తి చేయాలని కోరారు. కర్నూలు డీసీసీ నియామకంపై నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. చింతల మోహన్‌రావు, దాసరి చింతలయ్య, ఇస్మాయిల్, రజాక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బ్రతుకన్న, మహేంద్ర, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బజారన్న, కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, కేకేసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎజాజ్ అహ్మద్, సయ్యద్, నవీన్, సుజాత, ఎ.లలిత, హైమావతి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

రైతు ఖాతాల్లో రూ.8 లక్షలు మాయం

- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

హొళగుంద, జూలై 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని హెబ్బటం గ్రామానికి చెందిన రైతు కురువ రంగస్వామి బ్యాంకు ఖాతాల్లో రూ.8 లక్షలు మాయమయ్యాయి. దీంతో బాధిత యువరైతు పోలీసులను ఆశ్రయించారు. వివరాలివీ.. రంగస్వామి కొన్ని నెలల క్రితం 15 ఎకరాల పొలంలో పండించిన 400 బస్తాల బ్యాడిగి మిరపను గత నెల 24న కర్ణాటకలోని బ్యాడిగి మిరప మార్కెట్లో వ్యాపారులకు రూ.9.02 లక్షలకు విక్రయించారు. గతనెల 30వ తేదీన వ్యాపారులు రైతుకు సంబంధించిన ఆదోనిలోని బ్యాంకు ఆఫ్ బరోడా ఖాతాలో రూ.4.02 లక్షలు, కెనరా బ్యాంకు ఖాతాలో రూ.5 లక్షలు జమ చేశారు.

బ్యాంక్‌లో ఉన్న నగదును డ్రా చేస్తే ఇంట్లో పెట్టుకోవడానికి బయపడి బ్యాంక్‌లోనే ఉంచారు. అయితే వారం రోజుల క్రితం సిమ్ బ్లాక్ అయింది. మూడు రోజుల క్రితం కొత్త సిమ్ కూడా తీసుకున్నారు. అయితే డబ్బులు అవసరం ఉండడంతో మొదటగా ఆదోనిలోని కెనరా బ్యాంకుకు వెళ్లారు. బ్యాంకు బ్యాలెన్స్ చెక్ చేయగా రూ.లక్ష మాత్రమే ఉందని బ్యాంకు అధికారులు చెప్పారు. రూ.4 లక్షలు పలు దఫాల్లో కట్ అయినట్లు తెలిపారు. తర్వాత బాధిత రైతు బ్యాంకు ఆఫ్ బరోడాకు వెళ్లారు. అక్కడ కూడా బ్యాంకు బ్యాలెన్స్ చెక్ చేయగా రూ.4 లక్షలు కట్ అయినట్లు తెలిసింది. తమిళనాడు, మహారాష్ట్రలోని నాసిక్, కల్‌కత్తాలోని ఇతర బ్యాంకు ఖాతాలకు రూ.8 లక్షలను మళ్లించినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. బాధిత రైతు హొళగుంద పోలీసులను ఆశ్రయించారు.

రామ్‌కో పరిశ్రమ వద్ద ఉద్రిక్తత..

- చర్చలకు వచ్చిన రైతులను అడ్డుకున్న పోలీసులు
- నిరసనకు దిగిన సీపీఐ నాయకులు, రైతులు


సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద బైఠాయించిన రైతులు, సీపీఐ నాయకులు

కొలిమిగుండ్ల, జులై 7 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలపై సోమవారం చర్చలు జరుపుతామని వారం క్రితం చెప్పిన రామ్‌కో పరిశ్రమ ప్రతినిధులు రైతులను ఆ ప్రాంగణంలోకి అనుమతించకపోవడంతో సోమవారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు సోమన్న ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున రామ్‌కో పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. అయితే పోలీసులు భారీగా మొహరించి, రైతులను పరిశ్రమ రహదారిలోకి కూడా అనుమతించకపోవడంతో వాగ్వాదం నెలకొంది. దీంతో సీపీఐ నేతలు, రైతులు అక్కడే బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం పోలీసుల జోక్యంతో ఐదుగురిని లోపలికి అనుమతించి చర్చలు జరిపారు. చర్చలు విఫలం కావడంతో సీపీఐ నేతలు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలన్న ఆలోచన పరిశ్రమ వర్గాలకు ఏమాత్రం కనిపించడంలేదని విమర్శించారు. గతంలో చెప్పినట్లే యజమాన్యానికి తెలియజేస్తామంటూ పాతపాటే పాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

కమిషనర్ రవీంద్రబాబు



కమిషనర్‌కు సమస్యలు విన్నవిస్తున్న ప్రజలు

కర్నూలు న్యూసిటీ, జూలై 7(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని నగర కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి కమిషనర్ అర్జీలు స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంఈ లీల ప్రసాద్, ఆర్వో జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ విద్యాసాగర్

ఓర్వకల్లు, జూలై 7(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్ విద్యాసాగర్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అప్పన్నకు డాక్టరేట్

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భూగోళ శాస్త్ర పరిశోధక విద్యార్థి బెస్త అప్పన్నకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల విభాగపు నియంత్రణ అధికారి బి.రాజా మాణిక్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో భూమి, నీటి వనరుల అభివృద్ధికి రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ సాంకేతికతల ఉపయోగంతో సమగ్ర ప్రణాళిక రూపొందింపు అనే అంశంపై పరిశోధన డా.వై.సుజాత పర్యవేక్షణలో అప్పన్న పరిశోధనలు చేసినందుకుగానూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. తుంగభద్ర నది మార్ఫోమెట్రిక్ విశ్లేషణ, నీటి నాణ్యత, భూగర్భజలాల సామర్థ్య ప్రాంతాల గుర్తింపు, హంద్రీనది పరివాహక ప్రాంతం వర్షపాతం లక్షణాలు, భూగర్భ జలపునః నింపుదల, పంట దట్టత, పంట వైవిధ్యం అనే అంశాలపైన జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించారని తెలిపారు. అప్పన్నను ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం అధికారులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతు పనుల్లో భాగంగా నగరంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు ఏడీఈ నాగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిరినోబుల్ 11 కేవీ, ఎన్‌ఆర్.పేట 11 కేవీ ఫీడర్లలోని పలు కాలనీల్లో కరెంట్ ఉండదన్నారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గుర్తించి విద్యుత్ శాఖాధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

ఓర్వకల్లు, జూలై 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని మీదివేముల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ కంచుపాటి గోకారి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, గంగాధర్ రెడ్డి, ఖాజామియా విజయుడు ఉన్నారు.

టీడీపీ బెదిరింపులకు భయపడం

వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

కోడుమూరు, జూలై 7(ఆంధ్రజ్యోతి): టీడీపీ బెదిరింపులకు భయపడమని వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక స్నేహ ఫంక్షన్ హాలులో కోడుమూరు నియోజకవర్గ వైసీపీ విస్తృత సమావేశం సోమవారం నిర్వహించారు. ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తోందని, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. టీడీపీ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ, ఆదిమూలపు సతీష్, జడ్పీటీసీలు రఘునాథ్‌రెడ్డి నాయకులు ప్రసన్న కుమార్, మౌలాలి, ఎంపీపీ సునీత, అస్లాం, కృష్ణారెడ్డి, రమేష్‌నాయుడు, రవికుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

స్థిరమైన భవిష్యత్తుకు రోబోటిక్స్ 5.0

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): స్థానిక జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు అఖిల భారత సాంకేతిక విద్యామండలి సమన్వయంతో మానవ రోబో సహకారం - స్థిరీకరించిన వ్యక్తిత్వ వికాసం ఇండస్ట్రీ 5.0 అనే అంశంపై అధ్యాపకులకు నైపుణాభివృద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ కార్యక్రమానికి ట్రిపుల్ ఐటీ డీఎం ప్రొ.డా.జై. కృష్ణయ్య చైర్మన్ డా.జే. సుదర్శన్, ఐఈఈఈ రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ సొసైటీ హైదరాబాదు సెక్షన్ చాప్టర్ వారు కీనోట్ స్పీకర్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోబోట్‌లు మన దైనందిన జీవితంలో అనేక విధాలుగా సహాయపడుతాయన్నారు. రోబో కార్యక్రమంలో కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎం. గిరిధర్, కన్వీనర్ డా.బి. మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు రూరల్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగ రాజు అన్నారు. కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో సోమవారం జరిగిన తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ నాగరాజు, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఎంపీ ప్రజలకు వివరించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించాలని గ్రామ స్థులు ఎంపీ, కేడీసీసీబీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికా రులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వారు హామీనిచ్చారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యం: ఎమ్మెల్యే గౌరు చరిత

కల్లూరు: అభివృద్ధి, సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని 28వ వార్డు పందిపాడులో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గౌరు చరిత ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పంది పాడులో డ్రైనేజీ, తాగునీటి సమస్య వేధిస్తుందని ప్రజలకు ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ, అర్బన్ 16 వార్డుల ఇన్‌చార్జి పెరుగు పురుషోత్తంరెడ్డి, శేఖర్‌చౌదరి, శంకర్‌రెడ్డి, అయ్యపురెడ్డి, ప్రభాకర్‌యాదవ్, సల్కాపురం దేవేంద్రారెడ్డి, లక్ష్మీపురం రాధాకృష్ణారెడ్డి, దేవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

గూడూరు: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం గూడూరులో టీడీపీ అధ్యక్షుడు కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేమట వెంకటేష్, సృజన్, సింగిల్ విండో అధ్యక్షుడు దానమయ్య, కౌన్సి లర్లు రేమట సురేష్, షాషావలి, బుడ్డంగలి, పౌలు, నాగప్ప యాదవ్, చాంద్‌బాషా, మన్సూర్, తెలుగు శ్రీను, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కోడుమూరు: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని మండల కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలోని అనుగొండ గ్రామంలో సోమవారం సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్‌రెడ్డి, సర్వేశ్వరరెడ్డి, హనుమంతు, వెంకటస్వామి, నాగమద్దయ్య, పరమేష్, సుధాకర్, మౌలాలి, మిన్నల్లా పాల్గొన్నారు.

ఓర్వకల్లు: ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఓర్వకల్లులోని పెండేకంటి కాలనీలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్లా, ఆనంద్, ఆయూబ్ బాషా, చాంద్‌బాషా, శ్రీరాములు, అబ్దుల్లా, నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు అర్బన్: నగరంలోని ఐదో వార్డులో ఇంటింటికీ సుపరిపాలన కార్యక్రమం చేపట్టారు. టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామకృష్ణ, వార్డు ఇన్‌చార్జి జీఎల్‌వీ సుజాత శేషయాదవ్ ఆధ్వర్యంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ మహిళా కార్యదర్శి జి. విజయలక్ష్మి, బూత్ ఇన్‌చార్జిలు కళ్యాణి, హేమలత, హరిక, వసుంధర, మహేష్, మంజుల పాల్గొన్నారు.



గొందిపర్లలో ప్రజలకు కరపత్రాన్ని అందిస్తున్న ఎంపీ నాగరాజు, కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



పందిపాడులో కరపత్రాన్ని అందిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత



గూడూరులో కరపత్రాన్ని అందిస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి

మొరాయించిన రేడియోగ్రఫీ యంత్రం

అవస్థలు పడిన రోగులు



న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్‌లో ఎక్స్‌రే కోసం వేచి చూస్తున్న రోగులు

కర్నూలు హాస్పిటల్, జూలై 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని రేడియాలజీ విభాగంలో ఉన్న డైరెక్ట్ డిజిటల్ రేడియోగ్రఫీ యంత్రం మొరాయించింది. సాంకేతిక కారణాలతో గత వారం రోజులుగా ఈ యంత్రం పని చేయకపోవడంతో రోగులను న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్‌లోని ఎక్స్‌రే మిషన్‌కు పంపుతున్నారు. దీంతో రోగులు ఇక్కడ అక్కడ తిరగలేక అవస్థలు పడుతున్నారు. డైరెక్ట్ డిజిటల్ రేడియోగ్రఫీ మిషన్‌తో ప్రతి రోజు 200 మంది రోగులకు ఎక్స్‌రే పరీక్షలు చేస్తుంటారు. ఈ యంత్రం పని చేయకపోవడంతో న్యూడయాగ్నస్టిక్ బ్లాక్‌కు రోగులు పరుగులు పెడుతున్నారు. దీంతో అక్కడ 1, 2, 3 నెంబర్ల వద్ద రోగుల రద్దీ పెరిగింది. నాలుగో నెంబరులో ఉన్న 500 ఎంఏ ఎక్స్‌రే మిషన్ కూడా సోమవారం మొరాయించడంతో రోగులకు ఎక్స్‌రే కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. యంత్రాలను మరమ్మతులు చేసే సైరిక్స్ సంస్థ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ విషయాన్ని రేడియాలజీ వైద్యులు సంస్థకు ఫిర్యాదు చేసినా ఇంతవరకు యంత్రాలను మరమ్మతులు చేయలేదు. ఇప్పటికైనా హాస్పిటల్ అధికారులు స్పందించి మొరాయించిన యంత్రాలకు మరమ్మతులు చేయించాలని రోగులు కోరుతున్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవం

కర్నూలు లీగల్, జూలై 7(ఆంధ్రజ్యోతి): కర్నూలు మాదిగ లాయర్స్ ఫోరం ఆధ్వర్యంలో 31వ ఎమ్మార్పీఎస్ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మాదిగ లాయర్స్ ఫోరం రాష్ట్ర నాయకుడు బీఎస్ రవికాంత్ ప్రసాద్ మాట్లాడుతూ మాదిగ జాతి నాయకుల త్యాగాల ఫలితంగా 59 ఉప కులాల రిజర్వేషన్ అమలుకు సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు మాదన్న, ప్రభాకర్, ఎస్.రాజేష్‌బాబు, రాజేష్, జి.శ్యామ్సన్ పాల్గొన్నారు.

దండోరా ఉద్యమానికి 30 ఏళ్లు

గూడూరు, జూలై 7(ఆంధ్రజ్యోతి): మాదిగ దండోరా ఉద్యమానికి 30 సంవత్సరాలు అవుతుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మణిరాజు అన్నారు. సోమవారం గూడూరులో ఎమ్మార్పీఎస్ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంటి, నగర పంచాయతీ చైర్మన్ వెంకటేశ్వర్లు, కేడీసీసీ చైర్మన్ దానమయ్య, కౌన్సిలర్ బుడ్డంగలి, ఎమార్పీఎస్ నాయకులు దండు సుందరరాజు, ఇసాక్, మధు, పౌలు పాల్గొన్నారు.

మెగా పీటీఎంను పకడ్బందీగా నిర్వహించండి

ఓర్వకల్లు, జూలై 7(ఆంధ్రజ్యోతి): ఈ నెల 10న చేపట్టనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసులు కోరారు. సోమవారం ఓర్వకల్లులోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈవోలు ఓంకార్ యాదవ్, శ్రీధర్‌బాబు హాజరై మాట్లాడారు. ప్రతి పాఠశాల లీప్ యాప్‌లో ఫిట్‌నెస్ రిజిస్ట్రేషన్ ప్లాంట్స్ తప్పక చేయాలని, 10న జరిగే పేరెంట్స్ మీటింగ్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును సకాలంలో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషనల్ ట్రస్టుకు ఆర్థిక సాయం

కర్నూలు కలెక్టరేట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): వావిలాల కృష్ణమూర్తి ఎడ్యుకేషనల్ ట్రస్టు స్కూల్‌కు 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.30వేలు చెక్కును వావిలాల కృష్ణమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో తలారి కృష్ణ, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, భరత్ కుమార్, దుర్గారావు, ప్రమీల పాల్గొన్నారు.

వాసంతికి నివాళి



నివాళి అర్పిస్తున్న వాల్మీకి నాయకులు

కర్నూలు కలెక్టరేట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ముచ్చుమర్రి వాల్మీకి వాసంతి ప్రథమ వర్ధంతి సందర్భంగా వాల్మీకి సేవా సంస్థ కార్యాలయంలో సోమవారం అన్ని వాల్మీకి సంఘాల నాయకులు నివాళులర్పించారు. వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి వాసంతి హత్యకు గురై సంవత్సరం పూర్తయిందన్నారు. కాని నిందితుల ఆచూకీ ఇంత వరకు లభ్యం కాలేదన్నారు. ఈ హత్య మిస్టరీగా మిగిలిపోయిందని ఆరోపించారు. కార్యక్ర మంలో కుబేరస్వామి, శ్రీనివాసులు, బేతంకృష్ణుడు, తలారి కృష్ణ నాయుడు, రామనాయుడు, మల్లికార్జున, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి

కలెక్టర్‌కు ఆర్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్

కర్నూలు కలెక్టరేట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హాస్టల్‌లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలని రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్‌ఎస్‌ఎఫ్) జిల్లా కార్యదర్శి మహేష్ సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పి. రంజిత్‌బాషాకు వినతి పత్రం అందజేశారు. మహేష్ మాట్లాడుతూ హాస్టళ్లలో సక్రమంగా మెనూ పాటించడం లేదన్నారు. హాస్టళ్లకు శాశ్వత భవనాలు కేటాయించాలని, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మధు, ప్రవీణ్ పాల్గొన్నారు.

● **కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పీటీ సాయి ప్రదీప్ కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతి పత్రం అందజేశారు. సాయి ప్రదీప్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జూన్ నెల జీతం అందక 600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వీరికి జీతం అందకపోవడంతో కుటుంబ పోషణ భారాన్ని కష్టమవుతుందని అన్నారు. జీతాలు బిల్లులు పెట్టడంలో జీజీహెచ్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు బిల్లులు పెట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

● **చిన్న వ్యాపారులకు సుంకం రద్దు చేయాలి:** వెల్దుర్తి పట్టణంలో చిన్న వ్యాపారులకు సుంకం రద్దు చేయాలని వెల్దుర్తి పట్టణానికి చెందిన చిన్న వ్యాపారులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి వెల్దుర్తి పట్టణంలో 500 కుటుంబాలుపైన జీవన ఉపాధి కోసం తోపుడు బండ్లు, అరటి బండ్లు, చికెన్ బండ్లు, టీ షాపులు, కూరగాయల బండ్లు, పూల అంగళ్లు, గోబి బండ్లు పెట్టుకుని వీధి రోడ్లపైన బతుకుతున్నామని, కానీ సుంకం వసూలు చేసే వారు ప్రతిరోజు దౌర్జన్యంగా నువ్వు సుంకం ఇస్తావా, ఇవ్వవా లేకపోతే నీ అంతు చూస్తామంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సుంకాలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామాంజనేయులు, కృష్ణ, అనిల్, శివ బాషా పాల్గొన్నారు.

● కల్లూరు మండలం దిన్నెదేవరపాడు గ్రామంలోని టీజీవీ కాలనీలో వేయి లీటర్ల కెపాసిటీ గల నీళ్ల ట్యాంకు మాత్రమే ఉందని, ఈ నీరు సరిపోవడం లేదని, ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించాలని కలెక్టర్‌కు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కాలనీకి కేవలం సింగిల్ ఫేస్ ఓవర్ సప్లయ్ మాత్రమే ఉందని, దీని వలన టీవీలు, ఫ్రిడ్జ్‌లు చెడిపోతున్నాయని, వెంటనే ఈ కాలనీకి త్రీఫేస్ పవర్ సప్లయ్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఏటికి తరలిన పీర్లు



వర్కూరులో ఏటికి తరలివెళ్తున్న పీర్లు

కోడుమూరు రూరల్, జూలై 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో మొహర్రం భక్తిశ్రద్ధలతో ముగిసింది. వారం రోజులుగా పూజలందుకుంటున్న పీర్లను సోమవారం సాయంత్రం ఏటికి తరలించారు. పీర్ల చావిడిల నుంచి మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య పీర్లను వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఏటిలో నిమజ్జనం చేశారు. అనంతరం ముస్లింలు విషాదగీతం ఆలపిస్తూ చావిడికి చేరుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నగరంలో స్కూటర్ ర్యాలీ

కర్నూలు న్యూసిటీ, జూలై 7(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నగరంలో సీఐ టీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్పలు ర్యాలీని ప్రారంభించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేషు, అంజి, నరసింహులు, అబ్దుల్లా పాల్గొన్నారు.

సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు: ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు నరేంద్ర మోదీ అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, కర్షక విధానాలు దుర్మార్గంగా ఉన్నాయన్నారు. 44 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లను కుదించడం, పని గంటలు పెంచడం, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా సంపన్న వర్గాలకు అమ్మివేడం దారుణమన్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు: ఏవో

కోడుమూరు, జూలై 7(ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన ఎరువులపై కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ అన్నారు. పట్టణంలోని ఆయా ఎరువుల దుకాణాలను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు స్టాక్ పెట్టుకొని రైతులకు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా అందుబాటులో ఉందన్నారు. మండలానికి 220 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు.

పండ్ల మొక్కల పంపిణీ

ఓర్వకల్లు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు పండ్ల మొక్కలను పంపిణీ చేస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. ఓర్వకల్లులోని సీఎల్ఆర్‌సీ భవన్ సమీపాన సోమవారం రైతులకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా సన్న, చిన్న కారు రైతులకు వంద శాతం సబ్సిడీతో టెంకాయ, మామిడి, నిమ్మ, బత్తాయి, సీతాఫలం మొక్కలు అందించాన్నారు. కార్యక్రమంలో ఏపీవో మద్దేశ్వరమ్మ, ఉపాధి సిబ్బంది మధుశేఖర్, రైతులు పాల్గొన్నారు.

జీవో 77ను రద్దు చేయాలి: పీడీఎస్‌యూ




కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పీజీ విద్యార్థులకు ఉరితాడుగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు విడుదల చేయాలని, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని విద్యార్థులందరికీ వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు నరేష్, అస్లాం బాషా, కిరణ్, దినేష్ పాల్గొన్నారు.

ఐరన్ ఓర్ లీజును రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట పుల్లగుమ్మి రైతుల ధర్నా



ధర్నా చేస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు, రైతులు

కర్నూలు న్యూసిటీ, జూలై 7(ఆంధ్రజ్యోతి): వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామంలో ఐరన్ ఓర్ లీజును రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో రైతులు తరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములను సీతారామయ్య అనే ఐరన్ ఓర్ యజమానికి నుంచి కాపాడాలన్నారు. పచ్చని పొలాల్లో మైనింగ్ ఇచ్చేటప్పుడు అధికారులు కనీసం అక్కడున్న పరిస్థితులను పరిశీలించాలన్నారు. అనంతరం కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు మద్దిలేటి, రంగస్వామి. శీనివాసులు, పెద్ద లక్ష్మన్న, రాముడు, ఎల్లయ్య పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వాలి: సీపీఎం

కర్నూలు రూరల్ జూలై 7(ఆంధ్రజ్యోతి): నగరంలోని తుంగభద్ర నది అనుకొని ఉన్న అమీర్ హైదర్‌ఖాన్ నగర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిర్మలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ఓల్డ్‌సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అమీర్ హైదర్‌ఖాన్ నగర్ వాసులతో కలిసి కర్నూలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాముడు, రాజశేఖర్, షరీఫ్, విజయ్, షాహనాజ్, లక్ష్మీదేవి, ఇస్మాయిల్, నాగేంద్రరావు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

వేగవంతంగా పరిష్కరించండి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న డీఎస్ఎఫ్ నాయకులు

ఆదోని, జూలై 7(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారు లకు పంపుతూ గడువులోపు పరిష్కరించాని, ఎట్టి పరిస్థితు ల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలని సూచించారు.

పాఠశాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలి

ఆదోని అగ్రికల్చర్: మండలంలోని ఢణాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద బారికేడ్లు ఏర్పాట చేయాలని డీఎస్ఎఫ్ నాయకుడు ఉదయ్ కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాల పక్కనే ప్రధాన రహదారి ఉండటంతో వద్ద ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. వినోద్, మురళి, కిరణ్ రవి పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు, విద్యార్థులు

ఆస్పరి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ రామేశ్వరరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈశ్వర్, సురేంద్ర, విక్రమ్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీలో విచారణ

పత్తికొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బారత్‌గ్యాస్ ఏజెన్సీలో సోమవారం పౌరసరఫరాల డీటీ షహనాజ్ విచారణ చేశారు. ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'వినియోగదారులపై బండ' శీర్షికన వినియోగదారుల నుంచి అదనపు వసూళ్లపై కథనం ప్రచురితమైంది. స్పందించిన డీటీ బారత్‌ఏజెన్సీ కార్యాలయంలో గ్యాస్ కనెక్షన్ల వివరాలు, సిలిండర్ ధరలను నమోదు చేశారు. విచాణకు సంబందించిన నివేదికలను తహసీల్దార్‌కు అందించానని టీడీ ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఆమెతోపాటు వీఆర్ఏ పక్ర్దీన్ ఉన్నారు.



విచారణ చేస్తున్న డీటీ షహనాజ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రైతులకు అందుబాటులో ఎరువులు

ఆలూరు, జూలై 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆలూరు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చెంగలరాయుడు తెలిపారు. సోమవారం గ్రోమోర్ కేంద్రంలో ఎరువుల స్టాక్‌ను ఆయన పరిశీలించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏవో వెంకటేష్‌గౌడ్ ఉన్నారు.



స్టాకును పరిశీలిస్తున్న ఏడీ చెంగలరాయుడు

చెరువు కట్టపై కల్వర్టు నిర్మించాలి

దేవనకొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని చెరువు కట్టపై కల్వర్టు నిర్మించాలని విశ్రాంత హెచ్ఎం ఉచ్చీరప్ప, మజీ సైనికుడు రామాంజినేయులు కోరారు. హంద్రీనీవా నీరు పారుతూ, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో జ్యోతికి వినతిపత్రం ఇచ్చారు. నరేష్, ఈశ్వర్, జనర్ధాన్, యహియఖాన్ ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

అన్న క్యాంటీన్ పరిశీలన

ఆదోని టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కనున్న అన్నా క్యాంటిన్‌ను మున్సిపల్ కమిషనర్ కృష్ణ సోమవారం పరిశీలించారు. పరిసరాలను పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం బోజనం చేస్తున్న ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్

'ప్రకృతి' ఉత్పత్తులతో ఆరోగ్యం

మద్దికెర, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలతో ఆరోగ్యం వస్తుందని ఏవో రవి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. మండలంలోని 200 ఎకరాల్లో క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండా కూరగాయలు పండిస్తున్నారన్నారు. వీఆర్వో రంగస్వామి, కో ఆర్డినేటర్ భీమరాజు ఉన్నారు.



వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఏవో రవి

మూతబడి

- హాలహర్వి మండలంలో 101 మంది ఉపాధ్యాయుల కొరత
- మూతపడుతున్న బడులు



● ఈ చిత్రంలో కనిపిస్తున్న విద్యార్థులు పచ్చారపల్లి గ్రామంలోని పాఠశాలలో చదువుతున్నారు. ఇక్కడ 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 50 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. అయితే పాఠశాలకు ఉపాధ్యాయులు లేరు. దీంతో గతంలో గ్రామస్థులు పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపినా ప్రయోజనం లేకుండా పోయింది.

హాలహర్వి, జూలై 7(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ విద్యావస్థ అధ్వానంగా ఉంది. ప్రాథమిక పాఠశాలలు 26, ఉన్నత పాఠశాలలు 9, కేజీబీవీ పాఠశా ఉండగా, 6,300 మంది విద్యార్థులు చదువుతున్నారు.

బడిలో చదువు లేదు..

మారుమూల గ్రామమైన హాలహర్విలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. దాదాపు వంద మంది ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడికి నియమింపబడిన ఉపాధ్యాయులు పనిచేయలేమని వెళ్లిపోతున్నారు. దీంతో పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. బడిలో టీచర్లు లేరని ఎం చేయాలని పిల్లలు ఇంటి వద్ద అల్లరి చేస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ పట్ల ఆందోళన చెందుతున్నారు.

101 ఉపాధాయుల కొరత..

మండలంలో 123 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం 22 మంది మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో 101 మంది ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారు. 11 ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయులతో కొనసాగుతున్నాయి. ఉపాధ్యాయులు సమావేశాలు, సెలవులో వెళితే ఇక అంతే. ఇక సిరిగాపురం, అమృతాపురం, పచ్చారపల్లి గ్రామాల పాఠశాలలోల అసలు ఉపాధ్యాయులే లేరు. దీంతో పాఠశాలలు తెరుచుకోవడం లేదు.



శిరిగాపురం పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని

బడులు మూతపడుతున్నాయి.



మా ఊరిలో పాఠశాల ఉన్నా పాధ్యాయుడు లేడు. దీంతో బడి మూతపడింది. మారుమూల పల్లెల్లో జీవించమే మా నేరమా. ప్రభుత్వ అధికారులు స్పందించి ఉపాధ్యాయులను నియమించాలి. **- రామదాసు, పచ్చారపల్లి**

ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బంది



ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందిగా ఉంది. 101 మంది ఉపాధ్యాయులు తక్కువగా ఉంటే బడులు ఎలా నడపాలో అర్థం కావడం లేదు. 24 గ్రామాల్లో 26 పాఠశాలలు ఉండగా, కేవలం 22 మంది ఉపాధ్యాయులే ఉన్నారు. ఏ గ్రామానికి వెళ్లమని చెప్పాలో అర్థం కావడం లేదు. విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం, మరోసారి తీసుకెళతాం. **- ఈరన్న, ఎంఈవో, హాలహర్వి**

నేడు వైసీపీ సమావేశం

పత్తికొండ టౌన్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలో మంగళవారం వైసీపీ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ నాగరాజు తెలిపారు. సోమవారం మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు పోస్టాఫీసు వద్ద విగ్రహానికి నివాళి అర్పిస్తామని, కేకు కటింగ్ ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, పరిశీలకుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు మేయర్ బీవీ రామయ్య హాజరవుతారన్నారు.

కార్మికుల కోసం పోరాడతాం

తుగ్గలి, జూలై 7 (ఆంధ్రజ్యోతి):: కార్మికులు సమస్యల పరిష్కా.రానికి పోరాడతామని సీపీఎం మండల అధ్యక్షుడు శ్రీరాములు అన్నారు. సోమవారం తుగ్గలిలో ఈ నెల 9న చేయనున్న ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రంగరాజు, కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

అందుబాటులో ఎరువులు

మద్దికెర, జూలై 7 (ఆంధ్రజ్యోతి): రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో రవి అన్నారు. సోమవారం మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సూపర్ సిక్స్‌తో సంతోషం



పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని, జూలై 7(ఆంధ్రజ్యోతి): సూపర్‌సిక్స్ పథకాలతో ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, టీడీపీ పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు నిర్వహించి, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాదిలో చేసిన అభివృద్ధి వైసీపీ నాయకులకు కనపడలేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీల్లో 90 శాతం నెరవేర్చాని 64 లక్షల మందికి పించన్లు ఇస్తున్నామన్నారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 డీఎస్సీ పరీక్షలు పూర్తి చేశామని, కొద్దిరోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేస్తారన్నారు. వార్డు ఇన్‌చార్జి శ్రీనివాస్‌ఆచారి, భాస్కర్‌రెడ్డి, రామస్వామి, గుడిసె క్రిష్ణమ్మ, బుద్ధారెడ్డి, వాల్మీకి తిమ్మప్ప, భూపాల్‌చౌదరి, వెంకటేష్‌చౌదరి, అప్సర్‌బాషా, నీలకంఠప్ప పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కడమకుంట్లలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్యాంబాబు, టీడీపీ నేత తుగ్గలి నాగేంద్ర తదితరులు

తుగ్గలి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. సోమవారం కడమకుంట్లలో సుపరిపాలనలో తొలి అడుగు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా అని, సమస్యలను తెలుసుకున్నారు. ఏడాదిలోనే సూపర్‌సిక్స్‌లో నాలుగింటిని అమలు చేశామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించామని, గత వైసీపీ ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్రాన్ని అధఃపాతాలానికి నెట్టిందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, ట్రైబల్ సలహా మండలి సభ్యులు వెంకటపతి, మనోహర్ చౌదరి, తిరుపాల్‌నాయుడు, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ ఫక్కీరప్ప ఉన్నారు. అనంతరం రైతులకు కంది విత్తనాలను అందజేశారు. తుగ్గలి మండలానికి 89 యూరియా యూనిట్లు ఉన్నాయని, వందశాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను ఇస్తున్నామన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

దేవనకొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్‌లుగా మార్చి కార్మికుల పొట్టకొట్టారని ఆరోపించారు. ఈ నెల 9న చేయనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఆశోక్, యూసుఫ్‌బాష, నగేష్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

పీటీఎం పకడ్బందీగానిర్వహించాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

వెల్దుర్తి, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 10న మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుహాసినమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రవికిశోర్, ఎంఈవో ఇందిర, ఎంఈవో-2 రమేశ్‌తో సమీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు.

రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి



కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఆదోని అగ్రికల్చర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ బాషా డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. దస్తగిరి, శేఖర్, మో హన్, వీరేష్, నిషాద్, ఫాతిమా వైశాలి పాల్గొన్నారు.

బోగస్ పేర్లు చేరిస్తే చర్యలు

మద్దికెర, జూలై 7 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకం కోసం బోగస్ పేర్లు చేరిస్తే పాఠశాలలపై చర్యలు తప్పవని ఎంఈవో రంగస్వామి హెచ్చరించారు. సోమవారం మండలంలోని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేశారు. కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు బోగస్ హాజరును వేసినట్లు ఆరోపణలు వచ్చాయని, అలా చేస్తే అనుమతి రద్దు చేస్తామన్నారు. ఎంఈవో-2 మోహన్ ఉన్నారు.

ఉద్యోగులకు శిక్షణ తరగతులు

హాలహర్వి, జూలై 7(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వరలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి, పరిశుభ్రత, డ్రైనేజీ విషయాలపై ముందస్తు ప్రణాళిక కోసమే ఈ శిక్షణ ఏర్పాటు చేశామని తప్పక హాజరు కావాలన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

ఆదోని అగ్రికల్చర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆరులయ్య గుడి వీధిలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులుప్రేమ్ కుమార్ మనోజ్ మాదిగ, హనుమంతు, గిడ్డయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఆస్పరి: ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నసంజప్ప సంజప్ప, జెడ్పీటీసీ దొరబాబు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే వర్గీకరణ

ఆలూరు: కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయ్యిందని ఎమ్మార్పీఎస్ నాయకుడు ముత్యాల గాదిలింగ అన్నారు. సోమవారం ఆలూరులో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. సుధాకర్, ప్రభాకర్, బాలరాజు ఉన్నారు.

నేటి నుంచి బీఎల్‌వోలకు శిక్షణ

ఆదోని రూరల్, జూలై 7 ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నేటి నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రమేష్ తెలిపారు. సోమవారం మాట్లాడుతూ ఈసీ ఆదేశాల మేరకు ఈనెల 8, 9, 11, 14, 15, 16 తేదీల్లో ఓటర్ల జాబితాపై శిక్షణ స్తామని బీఎల్‌వోలంతా తప్పక హాజరు కావాలని సూచించారు.

దేవనకొండ ఏపీఎంగా వెంకట్రామిరెడ్డి



దేవనకొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌గా వెంకట్రామిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఓర్వకలు నుంచి దేవనకొండకు ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో ఇన్‌చార్జి ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న సరసన్న హాలహర్వి మండలానికి బదిలీపై వెళ్లారు.

న్యాయాధికారులపై వ్యాఖ్యలు సమంజసం కాదు

ఆదోని టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు న్యాయాధాకారిపై సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.శ్రీరాములు అన్నారు. సోమవారం మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను గౌరవించాలని, కించపరిచే వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. వ్యాఖ్యలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తాగునీటి కోసం గళమెత్తిన మహిళలు

- ఖాళీ బిందెలతో ఆలూరు పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి



తహసీల్దార్ ఛాంబర్‌లో నిరసన తెలుపుతున్న మహిళలు, నాయకులు

ఆలూరు, జూలై 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలో 15 రోజులుగా తాగునీరు ఇవ్వకపోవతే ఎలా బతకాలని మహిళలు మండిపడ్డారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో స్థానిక పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయాలను ముట్టఇంచారు. సిద్దేశ్వర కాలనీకి తాగునీరు సరఫరా చేసే పైపులైన్‌కు మూడు కనెక్షన్లు ఇవ్వడంతోనే తమకు నీరు రావడం లేదని సర్పంచ్ అరుణదేవిపై మండిపడ్డారు. అనంతరం తహసీల్దార్ ఛాంబర్‌లోకి దూసు కెళ్లారు. సీపీఐ నాయకులు రామాంజనేయులు, గోపాల్, గౌస్, రంగన్న మాట్లాడుతూ బాపురం రిజర్వాయర్ వాటర్‌మెన్ల నిర్లక్ష్యంతోనే నీరు సరఫరా కావడం లేదని అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించాలని భారీ ఎత్తున మహిళలు నినాదాలు చేయడంతో తహసీ ల్దార్ విజయ్‌కుమార్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు.

బెదిరించిన నాయకురాలిపై చర్యలు తీసుకోవాలి



సబ్ కలెక్టర్‌కు వినతపత్రం ఇస్తున్న నాయకులు

ఆదోని రూరల్, జూలై 7 ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికారిని బెదిరించిన మహిళా నాయకురాలిపై చర్యలు తీసుకోవాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు మోపిరి సూర్య, వీరేష్, దేవదాసు, సాయిరాం డిమాండ్ చేశారు. సోమవారం మాట్లాడుతూ టీడీపీకి మహిళా నాయకురాలు కుప్పగల్లులో తాను చెప్పిన వ్యక్తికి ప్రజా పంపిణీ బియ్యాన్ని ఎత్తించకపోతే తలలు తెగుతాయని రెవెన్యూ అధికారిని బెదిరించడాన్ని ప్రశ్నించారు. ఏలాంటి హోదా లేకున్నా, ప్రభుత్వ అధికారులను వేధించడమే ఆమె పనిగా వరిందని చర్యలు తీసుకోవాలని పబ్లిక్ గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన సబ్ కలెక్టర్ విచారణ చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

పేరెంట్స్ మీట్‌కు రండి..



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న హెచ్ఎం

పత్తికొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఈనెల 10న పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలోనిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్‌కు రావాలని హెచ్ఎం శ్రీదేవి, విద్యార్థులు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. సోమవారం క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పక వస్తానని హామీ ఇచ్చారు.

ప్రజల మన్ననలు పొందాలి

మద్దికెర, జూలై 7 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలని మాజీ జడ్పీటీసీ సభ్యుడు జమేదార్ రాజన్న యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు డి.మురళిధర్ రెడ్డి సూచించారు. ఏఎస్ఐ ఫణిరాజు వెల్దుర్తికి బదిలీ కావడంతో సన్మానించారు ఎన్.లక్ష్మినారాయణ, మాజీ ఎంపీపీ నీలకంఠరాయుడ, వలిసాహేబ్ ఉన్నారు.

పాడి అభివృద్ధికి ప్రభుత్వ సబ్సిడీ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

● దేవనకొండ పశువైద్యాధికారి వెంకటేష్



దేవనకొండ, జూలై 7 (ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం సబ్సిడీ కింద పశుగ్రాసం, వాక్సినేషన్ తదితర మైనవాటిని అందిస్తుందని దేవనకొండ పశువైద్యాధికారి ఎన్‌జీ. వెంకటేష్ తెలిపారు.

ప్రశ్న: మండలంలో పశువులు, జీవాలు ఎన్ని ఉన్నాయి?

జవాబు: ఎద్దులు, ఆవులు 13,750, గేదెలు 5,500, గొర్రెలు 76 వేలు, మేకలు 17 వేలు, కోళ్లు 14 వేలు మొత్తం లక్ష వరకు ఉన్నాయి.

ప్రశ్న: పశువులు, జీవాలకు టీకాలు వస్తున్నారా?

జవాబు: పశువులకు గొంతువాపు (హెచ్ఎస్) టీకా, గేదెలకు జబ్బువాపు (బీక్యూ)గాలికుంటు టీకాలు వేస్తున్నాం. అలాగే 80వేల జీవాలకు గురుకవ్యాధి, చీటిక వ్యాధి(ఈటీ), నట్టల నివారణ మందులను తాపించాం. గ్రామాల్లో కాంప్యులు నిర్వహించి చికిత్స చేస్తున్నాం.

ప్రశ్న: పశువులకు దాణా, గడ్డివిత్తనాల పంపిణీ చేశారా?

జవాబు: మండలంలో 550 కేజీల గడ్డి విత్తనాలను 5 కేజీల మినీ కిట్ రూ.115ల ప్రకారం ఖరీఫ్‌కు ముందే పంపిణి చేశాము. పశువుల దాణాను రెండు విడతల్లో పంపిణీ చేస్తాం. గతంలో పది మెట్రిక్ టన్నులు పంపిణీ చేయగా, రెండో విడతగా ఈ నెల చివరిలోగా మరో 30 మెట్రిక్ టన్నులు దాణా వస్తుంది. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో 50 కేజీల బస్తా రూ.555లకు ఇస్తుంది. రైతులు పశువైద్యకేంద్రాల్లో సంప్రదించాలి.

ప్రశ్న: పశువుల సంతతి అభివృద్ధికి ఏలాంటి చర్యలు తీసుకున్నారు?

జవాబు: జాతీయ కృతిమ గర్భధారణ పథకం కింద ఎదకు వచ్చిన పశువులకు ఉచితంగా వ్యాక్సిన్ వేస్తాం. రూ.150లు చెల్లిస్తే లింగ నిర్ధారిత వీర్యం సూదితో ఆడ దూడ పుడుతుంది.

ప్రశ్న: మినీ గోకులం షెడ్ల వివరాలు?

జవాబు: 45 గోకులం షెడ్లు మంజూరు కాగా, ఇప్పటికే 40 పూర్తయ్యాయి.

టిడ్కో గృహాలకు గ్రహణం వీడేదెన్నడో?

● అలంకారప్రాయంగా గృహాలు ● అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం ● పట్టించుకోని పాలకులు, అధికారులు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ ప్రభుత్వం నిరుపేదలందరికి సొంత ఇంటి కలను నిజం చేయాలన్న లక్ష్యంతో కోట్ల రూపాయలతో టిడ్కో గృహాలనిర్మాణాలను చేపట్టింది, ఇందులో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్, మైనార్టీ కాలనీలలో దాదాపు 3వేలకు పైగా గృహాలను నిర్మించి, దీనికి సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేసింది. గత టీడీపీ ప్రభుత్వం టిడ్కో గృహాలను ప్రారంభించి పంపిణీ చేసే సమయంలో ఎన్నికల రావడంతో అది కాస్త నిలిచిపోయింది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 5ఏళ్ళు ఏ మాత్రం పట్టించుకోకపోగా చివరికి ఎన్నికల ముందు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున ప్రోగ్రాం పెట్టి పంపిణీ చేసింది. అది కూడా అలాగే నిలిచిపోయింది. కనీసం ఈ కూటమి ప్రభుత్వంలో అయిన తమకు ఇల్లు చేతికి అందేనా, తమకు సొంత ఇంటి కల నెరవేరేనా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కేవలం కొంత మందికి మాత్రం పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. కాని లబ్ధిదారులు మాత్రం సొంత ఇంటి కల కోసం ఇంకా ఎదురుచూస్తునే ఉన్నారు.

గృహాల సముదాయంలో కరువైన వసతులు: శివన్న నగర్‌లో పూర్తి స్థాయిలో టిడ్కో గృహాలను నిర్మించి వదిలేశారు. అందులో కేవలం కొంత మందికి మాత్రమే తాళాలు ఇవ్వడంతో 15 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నాయి. మిగ తా వారు నివాసం ఉండడానికి ముందుకు రాకపోవడానికి కారణం ఏంటంటే తాగునీరు, డ్రైనేజీలు, విద్యుత్తు దీపాల సమస్యలు, ఇలాంటి మౌలిక వసతులు పూర్తి స్థాయిలో అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో అక్కడ నివాసం ఉండటానికి లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ నివాసాలు లేకపోవడంతో, పర్యవేక్షణ లేకపోవడంతో సముదాయం అంతా ముళ్ళ కంపలతో కనిపిస్తోంది. గృహాలు అక్కడక్కడ శిథిలావస్థకు చేరుకున్నాయి, తలుపులు ఊడిపోయాయి, కిటికీల అద్దాలు పగిలిపోయాయి, గృహాల సముదాయంలో ముళ్ళ కంపలు ఏపుగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారాయి, ఏపుగా పెరిగిన చెట్లు కరెంటు తీగలకు తగులుతూ ప్రమాదకరంగా మారాయి.


ముళ్లపొదలతో నిండిన టిడ్కో గృహాలు


గృహాల్లో ధ్వంసమైన తలుపులు

తాగునీటికి కూడా ఇబ్బంది పడుతున్నాం



రెండు సంవత్సరాలు పైగా నివసిస్తున్నాము ఇక్కడ తాగడానికి నీరు లేక ఇబ్బందిగా ఉంది. ఊరికి దూరంగా ఉండడం వల్ల ప్రతి అవసరానికి పట్టణంలోకి రావాలంటే ఇబ్బందిగా ఉంది. రాత్రి పూట వీధి దీపాలు లేక మహిళలు," ఎల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. .ఇళ్ళ చుట్టూ ముళ్ళ కంపలు పెరిగి పాములు, తేళ్ళు వస్తున్నాయి. ఇక్కడ మద్యం తాగే వారితో సమస్యలు వస్తున్నాయి.

-రాముడు, శివన్న నగర్

మహిళలు తిరగాలంటే భయపడుతున్నారు



నేను ఇక్కడ సంవత్సరము పైగా నివాసం ఉంటున్నా, మహిళలకు రావడానికి పోవడానికి ఇబ్బందిగా ఉంది. తాగేకి కూడా సమస్య ఉంది. చెట్లు ఏపుగా పెరిగి విద్యుత్ తీగలకు తగులుతున్నాయి, రోడ్డులో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు పోలీసుల భద్రత లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. విష సర్పాల బెడద ఎక్కువగా ఉంది.

- సురేష్ శివన్న నగర్

యూరియా పంపిణీపై అపోహలు వద్దు


మాధవరంలో యూరియాను పంపిణీ చేస్తున్న ఏవో జీర గణేష్

మంత్రాలయం, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ పంటలకు అవసరమైన యూరియా అందజేతపై అపోహలు వద్దని రైతులకు అవసరమైన మేర యూరియా అందజేస్తామని ఏవో జీర గణేష్ అన్నారు. సోమవారం మండలంలోని మాధవరంలో సచివాలయం వద్ద ఎరువులను పంపిణీ చేశారు. అంతకుముందు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులు అపోహలు పడవద్దని, పుష్కలంగా యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతులు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని, ఏ ఇబ్బందులు ఉన్నా రైతుభరోసా కేంద్రాలు సంప్రదించి యూరియా పొందవచ్చన్నారు. సమావేశంలో వీఏఏలు సువర్ణమ్మ, మధుకర్, దావీదు, రామయ్య, ఈరన్న, రామన్న, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరులోని సొసైటీ కార్యాలయంలో రైతులకు ఏవో శివశంకర్, ఏఈవో నరసింహులు యూరియాను అందజేశారు. 15 రోజులుగా వర్షాలు విస్తారంగా కురియడంతో రైతులందరు ఒక్కసారిగా యూరియా కోసం ఎగబడ్డారు. దీంతో యూరియా కొరత ఏర్పడింది. అయితే రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుండడంతో ఏడీఏ మహ్మద్ ఆదేశాల మేరకు సోమవారం ఏవో శివశంకర్ రైతులకు యూరియాను అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఇరువర్గాల ఘర్షణ

పెద్దకడుబూరు , జూలై 7 (ఆంధ్రజ్యోతి): పెద్దకడుబూరు మండల పరిధిలోని కొత్తగొల్లల దొడ్డి గ్రామంలో మొహర్రం వేడుకల్లో ఆదివారం రాత్రి ఘర్షణ జరిగింది. గ్రామానికి చెందిన బోయ నరసింహులు, ముసలయ్యలకు అదే గ్రామానికి చెందిన బోయ దుబ్బ వీరేష్, ఆంజేయులకు ఘర్షణ జరిగింది. ఘర్షణలో బోయ నరసింహుల తండ్రి ముసలయ్య తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గతంలోనే ఇరు కుటుంబాలకు భూ సమస్యలు ఉన్నట్లు తెలిసింది. ఈ సంఘటనపై పెద్దకడుబూరు పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

ఎమ్మిగనూరు రూరల్, జూలె 7(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గురుకుల కళాశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు నరసన్నయాదవ్, వీరేష్‌యాదవ్, మహేంద్ర, రాజేష్, రాజశేఖర్, ఉదయ్, రంగప్ప, సురేంద్ర లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సోమప్ప సర్కిల్‌లో ధర్నా నిర్వహించి తహసీల్దార్ శేషఫణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుండె ఆపరేషన్‌కు తక్షణ సాయం

నందవరం, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగలదిన్నె గ్రామానికి చెందిన వాల్మీకి పరశురాముడు గుండె ఆపరేషన్ ఖర్చు కోసం రూ 2లక్షల చెక్కును ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి బాధితుడికి సోమవారం అందజేశారు. గతంలో పరశురాముడికి గుండె అపరేషన్ జరిగింది. అయితే అది వికటించి ఇన్‌ఫెక్షన్ కావడంతో మళ్లీ అపరేషన్ చేయించుకోవాలన్న డాక్టర్ల సలహా మేరకు ఎమ్మెల్యే బీవీని సంప్రదించగా ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో అపరేషన్ కాకముందే (ఎల్‌వోసీ) ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షలను మంజూరు చేయించి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ కన్వీనర్ మాచాపురం కాశీంవలీ, సత్యారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సుదీర్, సుభాన్, మహబూబ్‌బాష పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపు

ఎమ్మిగనూరు టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం సదరం క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ 30 మంది సదరం పరీక్షల కొరకు అప్లై చేసుకోగా 15 మంది హజరయ్యారు, అర్హులకు పది రోజుల్లో సర్టిఫికేట్లు అందజేస్తామన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి: ఎంపీడీవో

నందవరం, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఈనెల 10న జరిగే పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో పుల్లయ్య కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అందరి ఉపాద్యాయులకు ప్రత్యేక సమావేశం జరిగింది. సమావేశంలో ఎంఈవో1,2, రఘునాథ్, రామాంజినేయులు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి

ఎమ్మిగనూరు రూరల్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంఎస్ నగర్‌లో ఉన్న లక్ష్మీనగర్ కాలనీలో సీసీ రోడ్డును నిర్మించాలని కాలనీ వాసులు బండా నాగేష్, గోపాల్, ముని, వీరేష్ కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ శేషఫణికి సమస్య గురించి వినతిపత్రం అందజేశారు. కాలనీ వాసులు రాజు, పెద్ద రంగన్న, చిన్న రంగన్న, అంబమ్మ, లక్ష్మీ, ఈరమ్మ, జయలక్ష్మి, హనుమంతమ్మ, శారద పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి

గోనెగండ్ల, జూలై 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉంచిన ఫీజ్ రియింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, తాలుకా అధ్యక్షుడు మునిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని తహసీల్దార్ కార్యాలయం దగ్గర అరగంట పాటు ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మన్సూర్ , రంగప్ప, సరేష్, కాశీం, రఫీక్ పాల్గొన్నారు.

మంత్రాలయం: ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న డిమాండ్ చేశారు. సోమవారం మంత్రాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ముందు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థోమస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారి వీరేష్, దివాకర్, అరుణాచారి, నవీన్, రాజు, విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

గోనెగండ్ల, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఎం కార్యదర్శి కరుణాకర్, సీఐటీయూ నాయకులు నబిరసూల్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని బస్టాండ్ ప్రాంగణం నందు సీఐటీయూ అధ్వర్యంలో ఆశావర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, ఆటోయూనియన్ నాయకులు కేవీపీఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, దాసరి సూజాత, మునెప్ప, వీరన్నగౌడ్, లాజర్, రాజు, మాబాషా, బాబు, వీరేష్, వలి, కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవరత్నాల రథంపై ఉత్సవమూర్తి


నవరత్నాల రథంపై విహరిస్తున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జూలై 7 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు నవరత్నాల రథంపై విహారించారు. సోమవారం ద్వాదశి శుభ దినాన్ని పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల ఆశీస్సులతో రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి తెల్లవారుజాము నుంచే విశేష పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య నవరత్నాల రథం పై ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను అధిష్టించి పండితులు హారతులు ఇచ్చిన అనంతరం ఆలయ ప్రాంగణ ం చుట్టూ అంగరంగా వైభవంగా ఊరేగించారు.

శ్రీమఠానికి రూ.1.12 లక్షలు విరాళం : రాఘవేంద్రస్వామి మఠాని కి వినుకొండ టీడీపీ మండల అధ్యక్షుడు మాదనేని అంజనేయులు కేజీ వెండి విలువచేసే నగదు రూ.1.12 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సురేష్ కోణాపూర్, శ్రీపతి ఆచార్ లు తెలిపారు. సోమవారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని నగదును విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

ఛాతుర్మాస దీక్షలు ప్రారంభం : పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు తన 13వ ఛాతుర్మాస దీక్షలను ఈ నెల 22 నుంచి దీక్షలు చేపడుతున్నట్లు మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి చాతుర్మాసదీక్షలు చేపట్టి, సెప్టెంబరు 8వ తేదీ వరకు దాదాపు 49 రోజులు దీక్షలో ఉంటారని తెలిపారు. ఈ చాతుర్మాస దీక్షల్లో మంత్రాలయం సరిహద్దులు దాటకుండా మంత్రాలయంలో ఉంటూ పూజలు చేస్తూ భక్తులకు అందుబాటులో ఉంటారన్నారు. 49వ రోజుల దీక్ష చేపట్టేందుకు మఠం అధికారులు రాఘవేంద్రస్వామి శిష్యులు పీఠాధిపతికి ఛాతుర్మాసదీక్ష చేపట్టాలని కోరేందుకు సిద్దం చేశామన్నారు. తన 13వ చాతుర్మాసదీక్షల విరమింపులో భారీ ఎత్తున ఊరేగింపు, తులాభారాలు, పుష్పాభిషేకం వంటివి నిర్వహిస్తామని తెలిపారు.

రైతులందరికీ యూరియాను అందజేయాలి

ఎమ్మిగనూరు రూరల్, జూలై 7(ఆంధ్రజ్యోతి): పంటలను సాగు చేసిన ప్రతి రైతుకు యూరియాను అందజేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కేసీ జబ్బార్, మాలిక్, తిమ్మగురుడు, భాస్కర్‌యాదవ్, రాజు, హనుమంతు, నరసింహులు, సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న యాదవ్ లు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలి

నందవరం, జూలై 7(ఆంధ్రజ్యోతి): సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని చదువుకోవాలని టీడీపీ నాయకులు వలీ అన్నారు. సోమవారం మండలంలోని మాచాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాలతో మండల పార్టీ కాశీంవలీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు అయిన బుక్స్, బ్యాగులు, పెన్నులు, డిక్షనరీ పంపిణీ చేశారు.

'మోసానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ'


ఎమ్మిగనూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ, ఎమ్మెల్సీ బీటీ నాయుడు


వగరూరులో కరపత్రాలు అందజేస్తున్నరాఘవేంద్రరెడ్డి

ఎమ్మిగనూరు, జూలై 7(ఆంధ్రజ్యోతి): మోసానికి బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ, మాజీ సీఎం జగన్, వైసీపీనాయకులని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడులు ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ఎంఎస్ నగర్‌లో నిర్వహించిన సుపరిపాలనకు తొలిఅడుగు కార్యాక్రమంలో ఎమ్మెల్యే బీవీ, ఎమ్మెల్సీ బీటీ నాయుడులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, నాయకులు మహేష్, మిన్నప్ప,దేవేంద్ర,శేకర్, మల్లి, రాజేస్, బీజేపీ నాయకులు తొగట నరసింహులు, వెంకటేశులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

మంత్రాలయం, జూలై 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వగరూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. కల్లుదేవకుంట సింగిల్ విండో చైర్‌పర్సన్ బోయ రాగమ్మ, మండల నాయకులు పవన్‌రెడ్డి, గోపాల్ ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, ఎల్లెల్సీ కాలువ చైర్మన్ చంద్ర, సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న, వీరారెడ్డి, లింగప్ప, మాజీ సర్పంచ్ ఏసన్న, మల్లేష్, జగదీష్, వీరేష్, రమేష్, రాజు, భీమిరెడ్డి, నాగరాజు, బూదురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందవరం: సీఎం చంద్రబాబు వల్లే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కర్నూలు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్, టీడీపీ నాయకులు సోమలగూడురు వెంకట్రామిరెడ్డి, రజకసంఘం నాయకుడు చంద్ర అన్నారు. కార్యక్రమాల్లో సత్యారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నరు.

ఆప్కాస్‌ను కొనసాగించాలి

ఎమ్మిగనూరు టౌన్, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తూ,అప్కాసును కొనసాగించాలని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, కేశన్న డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మునిపల్ కార్మికులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల ద్వారా రైతులకు ఆదాయం

మంత్రాలయం, జూలై 7 (ఆంధ్రజ్యోతి) : రైతులు తమ పొలాల్లో పండ్లు, మొక్కలు వంద శాతం సబ్సిడీతో అందజేస్తున్నామని నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. మాధవరం ఉన్నత పాఠశాల ఆవరణంలో కోసిగి ఏపీఎం ఖాళిక్ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పండ్లమొక్కలను పంపిణీ చేశారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దకడుబూరు, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జై భీమ్ వ్యవస్థాపక నాయకులు సిక్కిం జానయ్య, ఆదాము, ముక్కరన్న కోరారు. ఆదివారం మొహర్రం వేడుకల సందర్భంగా వేడుకలను చూసేందుక వచ్చిన వెంకటరాముడుపై అదే గ్రామానికి చెందిన కొందరు కులంపేరుతో దూషించి వెంకటరాముడుపై హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. పోలీసులు స్పందించకపోవడంతో పోలీస్ సేషన్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఏఎస్ఐ శివరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రోగన్న, సంసోన్, యోహాన్, సామేలు, భాస్కర్ పాల్గొన్నారు.

గోనెగండ్ల: మొహర్రం వేడుకలలో దళిత కులస్థుడి పై ఓ వర్గం వారు దాడి చేసి తీవ్రంగా గాయ పరిచారని దాడికి పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు కరుణాకర్ డిమాండ్ చేశారు. దాడికి కారణం అయిన వారిపై ఎస్సీఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో కేవీపీఎస్ ఆధ్వర్యలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన అన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : పెద్దకడుబూరు మండలం మూరవణి గ్రామంలో దళితులపైన దాడి చేసిన వారిని ఆరెస్టు చేయాలని కేవీపీఎస్ అధ్యక్షుడు తిమ్మన్న, కార్యదర్శి చిన్నప్పలు డిమాండ్ చేశారు. సోమప్ప సర్కిల్‌లో దాడి చేసిన వారిని ఆరెస్టు చేయాలని ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో రాజా రమేష్, సుమాల అంతోని, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


ఏఎస్ఐ శివరామ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బైభీమ్ నాయకులు

భక్తి శ్రద్ధలతో మొహర్రం

● కులమతాలకతీతంగా పాల్గొన్న ప్రజలు
● అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించిన పోలీసులు


పెద్దనేలటూరులో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం


ముగతిలో నిమజ్జనానికి వెళ్తున్న పీర్లు


కోసిగిలో పీర్ల ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

గోనెగండ్ల, జూలై 7(ఆంధ్రజ్యోతి): గోనెగండ్ల మండలంలోని పల్లెల్లో సోమవారం మొహరం వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భక్తులు భక్తి శ్రద్ధలతో ఫాతేహాలు ఇచ్చారు. మొక్కులు తీర్చుకున్నారు. పెద్దనేలటూరు, చిన్ననేలటూరు, హెచ్ కైరవాడి, గాజులదిన్నె, కులుమాల, అలువాల గంజహళ్లి, బైలుప్పల తదితర గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సాయంత్రం మొహరం జరిగింది. గ్రామాలలో కొంత మంది భక్తులు విచిత్రవేశధారణలు వేసి ప్రజలకు ఆకట్టుకున్నారు. గ్రామాల్లో అవాంచనీయ సంఘటనలు జరకుండా సీఐ విజయభాస్కర్ గట్టిబందోబస్తు నిర్వహించారు.

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు మండలంలోని సిరాలదొడ్డి, కడివెళ్ల, కందనాతి, మసీదుపురం తదితర గ్రామాల్లో సోమవారం మొహర్రం వేడుకలలు జరిగాయి. ఉదయం నుండే పీర్ల దేవుళ్లను ఊరేగింపు చేశారు. గ్రామంలోని భక్తులు పీర్ల దేవుళ్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఎస్ఐ కె.శ్రీనివాసులు ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నందవరం: కులమతాలకు అతీతంగా... త్యాగానికి ప్రతికగా మోహర్రం వేడుకలు జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరంతో పాటు, ముగతి, హలహర్వి, మాచాపురం, ఇబ్రహింపురం, సోమలగూడురు గ్రామాల్లో భక్తులు విచిత్ర వేషధారణలో వేశాలు వేసీ పీర్ల మొక్కులు తీర్చుకున్నారు. ఎస్ఐ కేశవ ఆధ్వర్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని గ్రామాల్లో గట్టి బందోబస్తు నిర్వహించారు.

కోసిగి: మండల కేంద్రమైన కోసిగితో పాటు చిన్నభోంపల్లి, మూగలదొడ్డి, కామన్‌దొడ్డి, అగసనూరు, ఆర్లబండ, వందగల్లు , కోల్‌మాన్‌పేట, దుద్ది తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం సాయంత్రం కోసిగిలో పీర్లను ఊరేగింపులో భారీగా ప్రజలు తరలివచ్చి తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ హనుమంతరెడ్డి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.